


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**నేడు పెద్దగంజాం గ్రామానికి సీఎం చంద్రబాబు**

- లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు గొట్టిపాటి, అనగాని, పార్థసారథి

2



# వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతం

- కేంద్ర, రాష్ట్రాల సమగ్ర కార్యాచరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధుల చర్చలు
- విశాఖ ఉక్కు.. రాష్ట్రానికి భావోద్వేగ అంశం
- పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది
- సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- నిర్వహణ వ్యయం తగ్గించుకుని, సమర్థత, సామర్థ్యం పెంచుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచన

- వివరాలు 2 లో..

### బ్రాండ్ బాబుతో పాటు..

## తిరిగొచ్చిన బ్రాండ్ విశాఖ!

- 10 నెలల్లోనే రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఏపీ ఆర్థికాభివృద్ధికి విశాఖ గుండెకాయ
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్‌గా తీర్చిదిద్దుతాం
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఎదుగుతుంది
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- విశాఖలో తాజ్ - వరుణ్ బే శాండ్స్ హోటల్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

3





## జూన్ నుంచి జనంలోకి..!

- మనం సాధించిన విజయాలు వివరించండి
- ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలి
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలి
- టీడీపీలో కార్యకర్తకే అగ్రతాంబూలం, ఆ తర్వాతే ఎవరైనా
- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన

6

## యువగళం హామీ నెరవేర్చిన యువనేత

- అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం
- పారిశ్రామిక సముదాయాలకు కనెక్టివిటీ పెంచడంలో ఈ రహదారి కీలకపాత్ర
- రూ.347 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ పనులు

8



### నేడు యథావిధిగా

## టెన్త్ సోషల్ పరీక్ష

రాష్ట్రంలో పదో తరగతి సాంఘిక శాస్త్రం (సోషల్ స్టడీస్) పరీక్షలను ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం యథావిధిగా నిర్వహించనున్నట్లు విద్యాశాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి మార్పు లేదని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. మార్చి 31న రంజాన్ సందర్భంగా సెలవు ప్రకటించినందున ముందు నిర్ణయించిన మేరకు ఏప్రిల్ 1న పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. పరీక్ష విషయంలో క్షేత్రస్థాయిలో విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు సమాచారం అందేలా డీఎల్‌ఓలు, ఆర్‌జేడీఎస్‌ఈలు, డీఈఓలు, ఏసీజీఈలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం వచ్చా



- సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం
- కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తాం
- కూటమి ధర్మం పాటించే బాధ్యత మేం తీసుకుంటాం
- పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా
- పార్టీలో నిరంతరం యువరక్తం పారాలి
- ఖర్చుల కోసం రాజకీయాలపై ఆధారపడాల్సిన అవసరం మాకు లేదు
- యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్

- వివరాలు 7 లో..

### కాంగ్రెస్ నీచ సంస్కృతికి

## ఆ ఘట్టం.. నిలువుటద్దం!

43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర

-గుణపాఠాలు 2

5

### తిరిగి దొరికిన గడ్డి పరకను మాను అనుకుని

## గంతులేస్తే వైకాపా మునిగిపోతుంది

వర్దెల్లి మురళి అబద్ధాల కుతంత్రం-16

4

## రేపు రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన

10

- పాల్గొననున్న నారా లోకేష్, అనంత్ అంబానీ
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



### విశాఖలో మంత్రి నారా లోకేష్

## 60వ రోజు ప్రజాదర్బార్

- మంత్రిని కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- అర్జీల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి హామీ

9

## పేదల సాధికారతే పీ4 లక్ష్యం

- వైసీపీ నేతల్లా దోచేసి విదేశాల్లో దాచుకోలేదు
- మంచి చేస్తుంటే ఓర్వలేకే సైకోల విమర్శలు
- సూపర్ 6, పీ4లకు ముడిపెట్టి తప్పుడు ప్రచారం
- టీడీపీ నేతలు పరుచూరి అశోక్‌బాబు, నీలాయపాలెం ధ్వజం

11



చైతన్యరథం

# వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతం

- కేంద్ర, రాష్ట్రాల సమగ్ర కార్యాచరణ
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధుల చర్చలు
- విశాఖ ఉక్కు.. రాష్ట్రానికి భావోద్వేగ అంశం
- పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది
- సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- నిర్వహణ వ్యయం తగ్గించుకుని, సమర్థత, సామర్థ్యం పెంచుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచన









అమరావతి (చైతన్యరథం): వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వశాఖ ప్రతినిధి బృందం సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఉండవల్లిలోని సీఎం నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత, తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ...రాష్ట్ర ప్రత్యేక రక్షణదళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలపై ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్(ఆర్ఐఎన్ఎల్)తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు.

ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో పాటు, సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

## యువ స్కేటర్ గ్రీష్మ రాష్ట్రానికి గర్వకారణం

**- సీఎం చంద్రబాబు అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): రోలర్ స్కేటింగ్‌లో ప్రతిభ చాటిన గ్రీష్మకు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగమ్మాయి, విశాఖకు చెందిన యువ స్కేటర్ దొంతారా గ్రీష్మ మూడు విభాగాల్లో బంగారు పతకాలను సాధించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలతో రాష్ట్రానికి, దేశానికి గ్రీష్మ మంచి పేరు తీసుకు వస్తుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

ఈనెల 25 నుంచి 30 వరకు తైవాన్లో జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్న గ్రీష్మ.. పెయిర్, పెయిర్ డ్యాన్స్, క్వార్టెట్లో పోటీ పడి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. అంతేకాదు.. మరో రెండు ఈవెంట్లలోనూ నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం 16 ఏళ్ల ఆర్టిస్టిక్ స్కేటర్.. విశాఖ వ్యాలీ స్కూల్లో ప్లస్ టు చదువుతోంది.

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం

**- ఆనంద్ మహీంద్రా ప్రశంసలు**

అమరావతి (చైతన్యరథం): ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. నాంది ఇండియా ఫౌండేషన్ స్థాపన వెనుక సీఎం చంద్రబాము ఆలోచన ఉందన్నారు. అప్పటి నుండి ఆయన అందిస్తున్న ఆచంచలమైన మద్దతుకు, ప్రోత్సాహానికి ధన్యవాదాలు. ప్రస్తుతం అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి చంద్రబాబు ఎంతో సంతోషిస్తారని ఆనంద్ మహీంద్రా పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్‌పై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, భారతదేశంలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు వివరించారు.




మరోవైపు ఈ నెల 29న కూడా కూడా ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు పెట్టారు. 'పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ వీడియో పెట్టారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు 'మేడ్ ఇన్ ఏపీ' ఉత్పత్తి చేరడం, ప్రపంచవ్యాప్తంగా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ రంజాన్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం. ముస్లిం సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు. అల్లా మీకు శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలి. ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## నేడు పెద్దగంజాం గ్రామానికి సీఎం చంద్రబాబు

- లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు గొట్టిపాటి, అనగాని, పార్థసారథి



అమరావతి (చైతన్యరథం): ఏప్రిల్ 1 వ తేదీన మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం, చినగంజాం మండలం, పెద్దగంజాం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి, అనంతరం ఏర్పాటు చేసే సభలో మాట్లాడతారు. ఈ సందర్భంగా కార్యక్రమంఏర్పాట్లను జిల్లాకు చెందిన సహచర మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరిశీలించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్‌తో కలిసి ఎన్టీఆర్ భరోసా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి..సీఎం రాక గురించి సమాచారం అందించారు. సీఎం చంద్రబాబు రాక సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సభా ప్రాంగణంలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

చైతన్యరథం

## బ్రాండ్ బాబుతో పాటు..

# తిరిగొచ్చిన బ్రాండ్ విశాఖ!





విశాఖపట్నం (చైతన్యరథం): చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు శరవేగంగా పరుగులు పెడుతోందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్‌కు తల్లి భువనేశ్వరితో కలిసి సోమవారం మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ బ్రాండ్ 'బాబు' తిరిగి వచ్చాడు.. దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ప్రగతికాముక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము సంకల్పం తీసుకున్నాం..గత 10 నెలల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామన్నారు. వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం

- **10 నెలల్లోనే రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు**
- **ఏపీ ఆర్థికాభివృద్ధికి విశాఖ గుండెకాయ**
- **విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్‌గా తీర్చిదిద్దుతాం**
- **దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఎదుగుతుంది**
- **మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన**
- **విశాఖలో తాజ్ - వరుణ్ బే శాండ్స్ హెూటల్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన**

కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. ఈ శంకుస్థాపన కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, పరిశ్రమరంగ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

### విశాఖలో ఐటి ద్వారా 5లక్షల ఉద్యోగాలు

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడుని 53 రోజులు జైలులో నిర్బంధించినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్‌గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతోపాటు విశాఖ ప్రజలు కూడా ఎంతో ఇబ్బందిపడ్డారు. మా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే దంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్‌గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5ఏళ్లలో 50వేల హెూటల్ రూమ్‌లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్‌క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోందని మంత్రి లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

### ఇన్నొవేషన్, బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

విశాఖ నగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో రూ.500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియం హెూటల్, గ్రేడ్ ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగర స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణల్లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థ పునాదికి దోహద పడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హెూటల్‌గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే

- (మిగతా వివరాలు 4లో)



## విశాఖకే మణిహారంగా తాజ్ - వరుణ్ బీచ్ శ్యాండ్స్




హెరిటేజ్ గ్రూప్ ఎండీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ.... వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్- వరుణ్ బే శ్యాండ్స్ హెూటల్ విశాఖ నగరానికే కాకుండా ఏపీకే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. ఒక మహిళా పారిశ్రామికవేత్తగా తానెప్పుడూ టీమ్ వర్క్‌ను నమ్ముతానన్నారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభుకిషోర్ టీమ్ వర్క్‌తో ఈ కొత్త ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిషోర్ ఎల్లవేళలా మా కుటుంబంపై అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారు, ఆయన అద్భుతమైన, క్రమశిక్షణతో కూడిన పారిశ్రామికవేత్త అన్నారు. ఎంతఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నారని కొనియడారు. ప్రభుకిషోర్ విజయం వెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందన్నారు. భార్య సహకారం లేనిదే ఏ వ్యక్తీ ఉన్నత శిఖరాలను అధిరోహించలేడు. జీవితంలో అనుకున్నది సాధించడానికి వయసుతో సంబంధం లేదని భువనేశ్వరి స్పష్టం చేశారు.

చైతన్యరథం

## బ్రాండ్ బాబుతో పాటు..

# తిరిగొచ్చిన బ్రాండ్ విశాఖ!



*(3వ పేజీ తరువాయి)*

స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ఏర్పాట్లను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్తతరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్‌గా మారే దిశగా ఆంధ్రప్రదేశ్ వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం

ఆంధ్రప్రదేశ్‌లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్‌కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు



ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఏపీ భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖ నగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్ – వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్ర ప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేసాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఏపీకి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్‌గా తీర్చి దిద్దేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, ఎండీ వరుణ్ దేవ్, డైరెక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసీఏ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు. తదితరులు పాల్గొన్నారు.





## తిరిగి దొరికిన గడ్డి పరకను మాను అనుకుని

# గంతులేస్తే వైకాపా మునిగిపోతుంది

### వర్దెల్లి మురళి అబద్ధాల కుతంత్రం-16

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే చెందిన 56 మండల పరిషత్‌లలో 40 మాత్రమే దక్కడం ఉన్నది ఊడడం కాదా? ఉపసర్పంచ్‌లు కూడా కలిపితే 248 స్థానాలకు గాను వైకాపా గెలిచింది కేవలం 104 మాత్రమే. వైకాపా రెబల్స్ గెలిచింది 141 స్థానాలలో అనేది అసలైన లెక్క కాదా?

ఎంపీపీ, ఉప ఎంపీపీ, ఉప సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు.

ఇటీవలి శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు 65 శాతం ఓట్లతో నెగ్గింది నిజం.

30.3.2025న వర్దెల్లి మరళి షరా మామూలుగానే అబద్ధాలతో సాక్షిలో భారీ వ్యాసం రాశారు. అందులో 56 మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో వైకాపా 40 స్థానాల్లో విజయం సాధించిందని గాలిలో తేలిపోయారు. ఉప సర్పంచ్‌లతో సహా మొత్తం ఉప ఎన్నికలు జరిగింది 248 స్థానాలు. అందులో వైకాపా గెలిచింది 104 స్థానాలు. వైకాపా రెబల్స్ గెలిచింది 141 స్థానాలలో అనేది నిజం. ఉపఎన్నికలు జరిగిన స్థానాలన్నీ వైకాపాకు చెందినవే కనుక టీడీపీ పోటీ చేయలేదు. టీడీపీ పోటీ చేసి గెలిస్తే అది అక్రమమని ఏడుస్తారు. వదిలేస్తే వెక్కిరిస్తారు. వైకాపా ఫ్రస్ట్రేషన్ పీక్‌లో ఉందనేదానికి మురళి వ్యాసం మంచి ఉదాహరణ. ఆత్మవిశ్వాసం పాతాళానికి పడిపోతున్న వైకాపా శ్రేణులకు తిరిగి ఆత్మవిశ్వాసం కల్పించే డూప్ చర్యగా ఆ వ్యాసం ఉన్నది.

ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు 65 శాతం ఓట్లతో గెలిస్తే, అదంతా రిగ్గింగ్ అంటూ ఆత్మవంచన చేసుకుంటారు. పరిషత్ ఉపఎన్నికల్లో దొరికిన గడ్డిపోచల్ని చేవదేలిన మానుల్లా భావించి గాలిలో తేలిపోతున్నారు. చీలిపోయిన టైర్‌కు ఎంత గాలి కొట్టినా ఎలా నిలుస్తుంది? టైరు మార్చుకోకుండా చేసే విన్యాసమంతా వ్యర్థ ప్రయత్నమే. సీబీఐ కోర్టు విచారణకు తప్పించుకోకుండా కోర్టు వాయిదాలకు హాజరై తన నిజాయితీని నిరూపించుకోకుంటే జగన్‌ను ప్రజలు నమ్మరు. తల్లి, చెల్లికి సమానా వాటా ఇవ్వకపోతే మహిళలు ఓట్లు వేయరు. వివేకా హత్యారోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డిని వెనకేసుకొస్తున్నంత కాలం జగన్ తిరిగి అధికారంలోకి రాడు. వేకువజాము ఫోన్‌కాల్‌పై సీబీఐ విచారణ చేసుకోమని స్వయంగా కోరితేనే జనం నమ్ముతారు. లేకుంటే ఇంతే సంగతులు.

పర్యటనల్లో తన చుట్టూ చేరి సీఎం అంటూ ఊగిపోయే మాఫియాల్ని చూసి, అది బలమనుకుంటే చివరకు వాపు అవుతుంది. కేవలం తొమ్మిది నెలల్లోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం చేయడంలో ప్రజా విశ్వాసం మెండుగా పొంది ఉన్నది. డీఎస్సీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు వేట నిషేధభృతి వచ్చే జూన్‌లోపు ఇవ్వబడుతుంది. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో భాగంగా కోటిమందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. ఒకే దఫాలో పింఛన్ రూ.1000 పెంచారు. 204 అన్న క్యాంటీన్లలో పేదలకు అతి తక్కువ ధరకు ఆహారం అందుతోంది. ఇలా మొదటి ఏడాదే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదనేది వాస్తవం.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# కాంగ్రెస్ నీచ సంస్కృతికి

# ఆ ఘట్టం.. నిలువుటద్దం!

**43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 2**

మొత్తం 294మంది ఎమ్మెల్యేలలో మెజారిటీ 165మంది ఎమ్మెల్యేలు ఎన్టీఆర్‌కు మద్దతుగా నిలిచిన సందర్భంలోనూ.. సంతకాల మోసానికి పాల్పడిన నాదెళ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఆనాటి గవర్నర్ ఆహ్వానించటం-కాంగ్రెస్ పెద్దల దుర్మార్గ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. ఆగస్టు 16,1984న ముఖ్యమంత్రిగా నాదెళ్ల ప్రమాణ స్వీకారానికి గవర్నర్ బంగ్లాలోని దర్బార్‌హాల్‌లో ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నాదెళ్ళకు మద్దతుగావున్న ఎమ్మెల్యేలు గవర్నర్ బంగ్లాకు చేరారు. 2.30గంటలకు మెజారిటీ టీడీపీ మరియు మిత్రపక్షాలకు చెందిన 159మంది ఎమ్మెల్యేలుఎన్టీఆర్‌తో కలిసి గవర్నర్ బంగ్లాకు చేరుకొన్నారు.ఎన్టీఆర్‌తోపాటు 159 ఎమ్మెల్యేలను గవర్నర్ అరెస్టు చేయించారు. అరెస్టు అయిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ మొత్తం సంఖ్యలో సగానికి పైన. 16 ఆగస్టు 1984 సాయంత్రం నాదెళ్ళ చేత ముఖ్యమంత్రిగా గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. గవర్నర్ రాజ్యాంగానికి కాకుండా కాంగ్రెస్‌కు తొత్తుగా వ్యవహరించిన ఘట్టం.. అప్పటి పార్లమెంట్ సమావేశాల్ని కుదిపేసింది.

## మంచి నిర్ణయాలపైనా ప్రజల్ని రెచ్చగొట్టిన కాంగ్రెస్

మునసబు, కరణం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దుచేస్తూ 08.02.1984 క్యాబినెట్ తీర్మానించింది. అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రిటైర్‌మెంట్ వయస్సు 58 ఏళ్ల నుండి 55 ఏళ్లకు తగ్గిస్తూ తీర్మానించడమైంది.

28.02.1984న 18 వేలమందిని రిటైర్ చేయించారు. -దీనితో అధికారులు, ఎన్‌జీవోలను కాంగ్రెస్ రెచ్చగొట్టింది.

09.04.1984న సామాన్యులకు వైద్యసేవల మెరుగుదలకు ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీస్‌ను రద్దు చేశారు.

నార్ల వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసుల మేరకు రాష్ట్ర సాహిత్య, సంగీత, నాటక అకాడమీని రద్దు చేశారు. దీనికి మంగళంపల్లి బాలమురళీకృష్ణ తీవ్ర నిరసన వ్యక్తపరిచారు.

కాంగ్రెస్ పాలనలో అవినీతి పెచ్చుమీరిపోయింది. ఆ ప్రభావం కొత్తగా ఎన్నికైన కొందరు టీడీపీ ఎంమ్మెల్యేలపై పడింది. దీన్ని అదుపు చేయడానికి ఏసీబీకి చిక్కిన మంత్రి రామచంద్రరావును మంత్రి వర్గం నుండి తొలగించారు. దీనితో టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులలో కొందరు భయాలకు లోనయ్యారు. వీరితో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ రాజశేఖర రెడ్డి తదితరులు కుట్రలు చేశారు.

కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని రద్దు చేసి 02.07.1984న జీయం షాను ముఖ్యమంత్రిని చేసింది ఇందిరాగాంధీ.

టీడీపీ ప్రభుత్వ ప్రథమ వార్షికోత్సవ సభలో 09.01.1984న ఎల్‌బిస్టేడియంలో కాంగ్రెస్ అనుకూల నినాదాలతో ఎన్టీఆర్‌పై హత్యా ప్రయత్నం చేశారు.

ఎన్టీఆర్ ప్రవేశంతో ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కాన్‌క్లేవ్‌లకు ప్రజాదరణ పెరిగింది. అలాగే దేశవ్యాప్తంగా ఎన్టీఆర్‌కు పెరుగుతున్న ప్రతిష్టను ఇందిరాంగాంధీ కూడా సహించలేకపోయింది. టీడీపీ ప్రభుత్వ రద్దుకు కుట్రలు చేశారు.

12.07.1984న ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, ప్లానింగ్ కమిషన్ మరియు ముఖ్యమంత్రుల సమావేశం ప్రధాని ఇందిరాగాంధీ అధ్యక్షతన జరిగింది. ఇందులో తొలుత ప్రసంగించే అవకాశం వచ్చిన ఎన్టీఆర్ ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వ రద్దుపై నిరసన తెలిపారు.

## అప్రజాస్వామికంగా ఎన్టీఆర్ ప్రభుత్వ రద్దు...

ప్రజా సంక్షేమం..రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఎన్టీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేసిన సంస్కరణల వల్ల అత్యధిక ప్రజానీకంలో సానుకూలత పెరిగింది.



కానీ కొన్ని సెక్షన్లలో ఎన్టీఆర్‌పై వ్యతిరేకత వచ్చింది. దీన్ని అతిగా అంచనా వేసిన ఇందిరాగాంధీ మరియు వైయస్ రాజశేఖరరెడ్డి ముఠా కలపదొంగ రాంలాల్‌ను ఏపీ గవర్నర్‌గా నియమించి అప్రజాస్వామికంగా ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. తోలు బొమ్మ ప్రభుత్వాన్ని నియమించారు.

కాంగ్రెస్ కుట్రలపై ప్రజా తిరుగుబాటు -సమర్థవంతంగా సమన్వయం చేసిన చంద్రబాబు

శ్రీమతి బసవతారకంను ట్రీట్‌మెంట్ కోసం అమెరికాలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడి పర్యవేక్షణలో చేర్చడమైంది. ఎన్టీఆర్ ఆమె కోసం 01.06.1984 అమెరికాకు వెళ్లారు. ఆ సందర్భంలో ఎన్టీఆర్‌కు జరిగిన రొటీన్ హెల్త్ చెకప్‌లో వారికి హార్ట్ ప్రాబ్లమ్ వున్నట్టు డాక్టర్లు నిర్ధారించారు.

ఎన్టీఆర్ హార్ట్ ఆపరేషన్ కోసం తిరిగి అమెరికాకు 23.07.1984న వెళ్ళారు.

కరువు సహాయం కోరే మిషతో 15.06.1984న ఆర్థిక శాఖామంత్రి నాదెళ్ల భాస్కరరావు ఢిల్లీ వెళ్ళి ప్రణబ్ ముఖర్జీని కలిశారు.

ప్రణబ్ ముఖర్జీ డైరెక్షన్‌లో నాదెళ్ల ఇందిరాగాంధీని కలిశారు. ఇందిరాగాంధీ చెప్పిన మేరకు మూపనార్‌ను కలిశారు. ఇక్కడ జరిగిన విషయాలు పీవీ నరసింహారావుకు చెప్పకూడదని చెప్పారు. వీరికి ఎన్టీఆర్ గుండె ఆపరేషన్‌కు జూలైలో అమెరికాకు వెళ్తారని తెలుసు.

నేదురుమల్లి జనార్ధనరెడ్డి, వైయస్ రాజశేఖరరెడ్డి, మదన్‌మోహన్ ఎప్పుడంటే అప్పుడు తరచూ గవర్నర్‌ను కలుస్తున్నారు.

హూస్టన్‌నగరంలోని టెక్సాస్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో 18.07.1984న ఎన్టీఆర్‌కు హార్ట్ బైపాస్ సర్జరీ జరిగింది.

జులై మూడవ వారంలో హైదరాబాద్‌లో మతకల్లోలాలు సృష్టించారు. కర్ఫ్యూ విధించారు.

మంత్రివర్గం నుండి నాదెళ్లను తొలగించవద్దని ఖాళీపేపర్లపై శాసనసభ్యుల సంతకాల్ని సేకరించారు.

సంతకాల కుట్రపై నాదెళ్లను చంద్రబాబు నిలదీశారు. ఎన్టీఆర్‌కు విషయం తెలియజేశారు.

14 ఆగస్టు 1984 ఉదయం అనకాపల్లి ఎమ్మెల్యే రాజా కన్నబాబు తన కారులో అయ్యన్నపాత్రుడిని నాదెళ్ల ఇంటికి తీసుకెళ్ళాడు. ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రిగా తొలగించబోతున్నామని చెప్పి పేపరు ఇచ్చి సంతకం చేయమన్నారు. అయ్యన్నపాత్రుడు సంతకం చేయకుండా తిరస్కరించి జూబ్లీహిల్స్‌లోని నాదెళ్ళ ఇంటినుంచి తిరిగి వచ్చేశారు.

జరిగిన విషయాన్ని హోంమంత్రి హరిరామ జోగయ్య చెప్పగా అలాంటి సమాచారం ఇంటెలిజెన్స్ రిపోర్టులో లేదని అయ్యన్నపాత్రుడుతో చెప్పి ఎందుకైనా మంచిది ఉపేంద్రకు చెప్పమని సలహా ఇచ్చారు.

ఉపేంద్ర గారికి చెప్పగా ఆయన ఆశ్చర్యపోయాడట.

ఎన్టీఆర్ అమెరికా నుండి డాక్టర్ల సలహా కాదని హైదరాబాద్‌కు 14 ఆగస్టు 1984న వచ్చేశారు.

ఎన్టీఆర్‌తో చంద్రబాబు చర్చించారు. కేబినెట్ అత్యవసర సమావేశం అబిడ్స్ రెసిడెన్స్‌లో సాయంత్రం 5 గంటలకు జరిగింది. ఒక లేఖను గవర్నర్‌కు పంపారు.

నాదెళ్ళను మంత్రిగా తొలగించవద్దని చెప్పి 91మంది ఎమ్మెల్యేల దగ్గర తీసుకొన్న సంతకాల పేపరు కవర్ మార్చి ఎన్టీఆర్‌పై అవిశ్వాసం లెటరు కొత్తగా తయారు చేసి 91మంది ఎమ్మెల్యేల సంతకాల్ని జతచేసి మోసం చేశారు. దాన్ని కాంగ్రెస్ నేతల సహకారంతో గవర్నర్ రాంలాల్‌కు చేర్చారు.

చంద్రబాబు వేగంగా స్పందించి ఎమ్మెల్యేలకు ఫోన్లు చేయించి వారిని ఎన్టీఆర్ నివాసానికి రప్పించారు. అక్కడనుంచి ప్రత్యేక బస్సుల్లో రామకృష్ణ స్టూడియోకు చేర్చారు. చిత్తూరు జిల్లా పరిషత్ ఎన్నికల అనుభవం జోడించి చంద్రబాబు ఎమ్మెల్యేల క్యాంపు నిర్వహించారు. ఎన్టీఆర్‌కు మద్దతుగా 168మంది ఎమ్మెల్యేలను మెరుపు వేగంతో చంద్రబాబు కూడగట్టారు.

15 ఆగస్టు 1984 ఉదయం 7 గంటలకే కాంగ్రెస్ నేతలు గవర్నర్ రాంలాల్‌ను కలిశారు. ఉదయం 8 గంటలకు నాదెళ్ళ గవర్నర్‌కు ఎన్టీఆర్‌పై అవిశ్వాసం తప్పుడు లేఖను సమర్పించారు.

నాదెళ్ళ గవర్నర్ బంగ్లాలో వుండగానే ఏపీసీసీ అధ్యక్షుడు వై.ఎస్ రాజశేఖరరెడ్డి, అసెంబ్లీలో కాంగ్రెస్‌పక్ష నేత ఎ మదన్ మోహన్ గవర్నర్ ఆఫీసుకు చేరారు.

విశ్వాస పరీక్షకు ఆగస్టు 18న అసెంబ్లీని సమావేశ పరచమని ఎన్టీఆర్ గవర్నర్ రాంలాల్‌ను ఆగస్టు 15న కోరారు.

కాంగ్రెస్ నాదెళ్ళకు మద్దతు బహిరంగంగా ప్రకటించింది.

163 మంది ఎమ్మెల్యేలతో ఎన్టీఆర్ గవర్నర్ బంగ్లాకు పెరెడ్ చేశారు.

ఆగస్టు 15 రాత్రి ఇందిరాగాంధీ వ్యక్తిగత కార్యదర్శి ఆర్‌కె ధావన్ గవర్నర్‌కు ఫోన్ చేసి ఎన్టీఆర్‌ను భర్తరఫ్ చేసి నాదెళ్ళను ముఖ్యమంత్రిని చేయమని ఆదేశించారని వెంగళరావు ద్వారా తెలిసింది.

కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జికె మూపనార్ ఆగస్టు 16న హైదరాబాద్ చేరారు. ఉదయం 11.30 గంటలకు గవర్నర్‌ను కలిశారు. వెంటనే రాజీనామా చేయమని ఎన్టీఆర్‌కు గవర్నర్ లేఖ పంపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయమని నాదెళ్ళకు గవర్నర్ మరో లేఖ పంపారు. అలా ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ గొంతు కోశారు.

ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి 149 టీడీపీ ఎమ్మెల్యేలు మరియు 19మంది మిత్రపక్షాల ఎమ్మెల్యేలు మొత్తం 165మందిని ఎన్టీఆర్ విలేకర్లద్వారా దేశానికి చూపించారు. మొత్తం 294 ఎమ్మెల్యేలలో మెజారిటీ 165 మంది ఎమ్మెల్యేలు ఎన్టీఆర్‌కు మద్దతుగా నిలిచారు.

అయినా 16 ఆగస్టు 1984న నాదెళ్లను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి గవర్నర్ బంగ్లాలోని దర్బార్ హాల్‌లో ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నాదెళ్ళకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యేలు గవర్నర్ బంగ్లాకు చేరారు.

2.30 గంటలకు మెజారిటీ టీడీపీ మరియు మిత్రపక్షాలకు చెందిన 159మంది ఎమ్మెల్యేలు ఎన్టీఆర్‌తో కలిసి గవర్నర్ బంగ్లాకు చేరుకొన్నారు. ఎన్టీఆర్‌తోపాటు 159 ఎమ్మెల్యేలను గవర్నర్ అరెస్టు చేయించారు. అరెస్టు అయిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ మొత్తం సంఖ్యలో సగానికి పైగా ఉన్నారు.

16 ఆగస్టు 1984 సాయంత్రం గవర్నర్ నాదెళ్ళ చేత ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. గవర్నర్ రాజ్యాంగానికి కాకుండా కాంగ్రెస్‌కు తొత్తుగా వ్యవహరించారు.

ఈ అక్రమ చర్యలు పార్లమెంట్ సమావేశాల్ని కుదిపి వేశాయి.


## ప్రజా తిరుగుబాటుపై పోలీసుల కాల్పులు

కాంగ్రెస్ కుట్రలు, రాంలాల్ దుశ్చర్యలపై తెలుగుజాతి ఆగ్రహజ్వాలలు ఎగిసిపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, సభలు, ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. అనంతపురం జిల్లా కొత్త చెరువులో నిరసనకారులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు పౌరులు చనిపోయారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో 27మంది చంపబడ్డారు. వందమందికి పైగా క్షతగాత్రులయ్యారు.

రాష్ట్రమంతా స్థంబించిపోయింది. విద్రోహ ఎమ్మెల్యేలు బైట తిరగలేని స్థితి కల్పించారు ప్రజాస్వామ్య ఉద్యమకారులు.

21 ఆగస్టు 1984న జరిగిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# జూన్ నుంచి జనంలోకి..!

- మనం సాధించిన విజయాలు వివరించండి
- ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలి
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలి
- టీడీపీలో కార్యకర్తకే అగ్రతాంబూలం, ఆ తర్వాతే ఎవరైనా
- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన




యలమంచిలి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలి.. పెన్షన్లు, అన్న క్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్‌టీపీసీ, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లండి.. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళ్తాయి..ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో సోమవారం నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇటీవల నేను ఢిల్లీలో ఒక ఫంక్షన్‌కు వెళ్లాను, అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. 5 లక్షలు చేయలేకపోతున్నాం, కోటి సభ్యత్వాలు ఎలా చేశారని ఇతర పార్టీల నేతలు అడిగారు, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్, యలమంచిలి నియోజకవర్గంలో 41వేల సభ్యత్వం చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్‌లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం, ఈ విషయంలో స్పష్టతతో ఉన్నాం, కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం అయిదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడువిడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం, అధైర్యపడవద్దని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.



## అలకలు మాని పార్టీకోసం పనిచేయండి

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి, మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈ లోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియామకాన్ని పూర్తిచేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్‌పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలు మాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా వైసీపీ పాలనలో అయిదేళ్లు నరకం అనుభవించారు, ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోం మంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నా యి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు, ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి చంద్రబాబు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈ రోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి, పరిష్కరించుకొని ముందుకు సాగాలని మంత్రి లోకేష్ సూచించారు.

## ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్, కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు కేడర్ చొరవ చూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్‌కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు అయింది. మరో రెండునెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌ఛార్జి ప్రతివారం కార్యకర్తలతో కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలను మంత్రి లోకేష్ కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి లోకేష్ అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

## తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. వైకాపా సర్పంచ్‌లతో పాటు 10శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్‌కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదు, ఆ సమస్యను పరిష్కరించండి. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించండి. ఉపాధి హామీ,నీరు-చెట్టు బిల్లులు చెల్లించండి, కార్యకర్తలపై పెట్టిన తప్పుడుకేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధిహామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్నిసంప్రదించాలని మంత్రి లోకేష్ కోరారు.

ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.















# కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం వచ్చా

- సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం
- కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తాం
- కూటమి ధర్మం పాటించే బాధ్యత మేం తీసుకుంటాం
- పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా
- పార్టీలో నిరంతరం యువరక్తం పారాలి
- ఖర్చుల కోసం రాజకీయాలపై ఆధారపడాల్సిన అవసరం మాకు లేదు
- యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్






యలమంచిలి (చైతన్యరథం): కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు కాదు.. సమస్యలు పరిష్కరించేందుకు వచ్చానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సోమవారం మంత్రి లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ విధ్వంస పాలనపై అందరం కలిసికట్టుగా పోరాడి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లు సాధించాం. 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని సీఎం చంద్రబాబునాయుడు అంటున్నారు.




ఈ రోజు పార్టీలో చాలా మార్పు వచ్చింది. యువకులకు అవకాశం కల్పించాం. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అనే మాటను శిరసావహిస్తూ.. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నాం. వారి సమస్యలను తెలుసుకుంటున్నాం. నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి. చంద్రబాబునాయుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారని మంత్రి లోకేష్ చెప్పారు.

## రికార్డులు సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి మంది సభ్యత్వాలతో టీడీపీ చరిత్ర సృష్టించింది. నేను ఎక్కడికి వెళ్లినా సభ్యత్వం గురించే అడుగుతున్నారు. రికార్డులు సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం. 2014 మహానాడులో కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ప్రారంభించాం. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ పాలనలో అనంతపురంలో టీడీపీ కార్యకర్త ఒకరిని ఆయన పిల్లల ముందే హత్య చేశారు. ఆ టీడీపీ కార్యకర్త పిల్లలను దత్తత తీసుకుని చదివించాం. నేడు వారు ఐబీఎం వంటి ప్రఖ్యాత సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ సుమారు రూ.140 కోట్లు ఖర్చుచేసింది. ఇప్పుడు ప్రమాదబీమాను రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తలకు ఇంకా చేయాల్సింది చాలా ఉంది. కార్యకర్తలు సొంత కాళ్లపై నిలబడేలా ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తాం. హెరిటేజ్ ఆ విధంగానే వృద్ధిపథంలోకి వచ్చింది. మా ఖర్చుల కోసం రాజకీయాలపై ఆధారపడాల్సిన పనిలేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం

మహానాడు నాటికి అన్ని కమిటీలను పూర్తిచేయాలి. మన పార్టీలో పెద్ద జబ్బు ఉంది. అదే అలక. మనం అందరం కుటుంబ సభ్యులం. సమస్యలు ఉంటే కలిసికట్టుగా చర్చించుకుని పరిష్కరించుకుందాం. ప్రతి బుధవారం కార్యకర్తలతో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సమావేశం నిర్వహించాలి. గురువారం సదరు ఇన్‌ఛార్జి.. ఎమ్మెల్యేతో చర్చించాలి. కూటమి ధర్మం ప్రకారం యలమంచిలి సీటును జనసేనకు కేటాయించాం. కూటమికి 58శాతం ఓట్లు వచ్చాయి. చిన్న, చిన్న సమస్యలు ఏవైనా ఉంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలి. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు పీకిందేమీ లేదు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పెద్దఎత్తున విన్నవిస్తున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 స్థానంలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి లోకేష్ సూచించారు.

## కూటమి ధర్మం పాటించే బాధ్యత మేం తీసుకుంటాం

నియోజకవర్గ పర్యటనల్లో పోలీసులు వద్దన్నా వస్తున్నారు. ఇదే పోలీసులు గతంలో చంద్రబాబునాయుడిని గేటు దాటనివ్వలేదు. రామతీర్థం వస్తుంటే పోలీసులే టిప్పర్లు అడ్డుపెట్టిన పరిస్థితి. చేయని తప్పునకు చంద్రబాబుని 53 రోజుల పాటు జైల్లో అక్రమంగా నిర్బంధించారు. నా యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. నాపై 23 కేసులు నమోదు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్నామని కష్టకాలాన్ని మర్చిపోకూడదు. కలిసికట్టుగా పనిచేయాలి. కూటమి ధర్మం అందరూ పాటించాలి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో కూటమి ధర్మం పాటించే బాధ్యత తీసుకుంటాం. సమస్యలు ఉంటే కలిసికట్టుగా చర్చించుకుని పరిష్కరించుకోవాలి. మిత్రధర్మం పాటించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా

పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా. పార్టీలో నిరంతరం యువరక్తం పారాలి. ఒక వ్యక్తి ఒక పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువగా ఉండకూడదు. ఒక మండల పార్టీ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఎందుకు కాకూడదు.. పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భరోసా ఇచ్చేందుకు రాలేదని.. సమస్యలు పరిష్కరించేందుకు వచ్చానని చెప్పారు. అనంతరం ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా మంత్రి వంగలపూడి అనితతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, టీడీపీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

అంతకుముందు విశాఖ నుంచి అచ్యుతాపురం బయలుదేరిన మంత్రి నారా లోకేష్‌కు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గాజువాక సెంటర్, అనకాపల్లి బైపాస్ వద్ద పార్టీ జెండాలు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాన్వాయ్ ఆపి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారితో కలిసి ఫోటోలు దిగారు.



# యువగళం హామీ నెరవేర్చిన యువనేత

- అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం
- పారిశ్రామిక సముదాయాలకు కనెక్టివిటీ పెంచడంలో ఈ రహదారి కీలకపాత్ర
- రూ.347 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ పనులు



అనకాపల్లి(చైతన్యరథం): అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14కి.మీ.ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు రహదారి విస్తరణ చేపట్టాలని యువనేత లోకేష్‌కు విన్నవించారు. ఆనాడు లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారిని రూ.347 కోట్ల ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ఆర్థికసాయంతో 4లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ తోపాటు రెండు మైనర్ బ్రిడ్జిలు, 47 కల్వర్టులు నిర్మిస్తారు. ఈ ప్రాంతం విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లో భాగంగా రాంబిల్లి, అచ్యుతపురం, పరవాడ వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక సమూహాలకు దగ్గరగా ఉంది. దీంతో భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ రోడ్డు విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ రోడ్డు అనకాపల్లి సమీపంలోని ఎన్‌హెచ్-16 జంక్షన్ వద్ద ప్రారంభమై అచ్యుతాపురం వద్ద ముగుస్తుంది. ఈ రహదారి హరిపాలెం రోడ్డు, పూడిమడక రోడ్డు వెంబడి నివాసాలు, పారిశ్రామిక సంస్థలు, మత్స్యకార గ్రామాలకు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో 5595.47 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఏపీఎస్‌ఈజెడ్‌కు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. అనకాపల్లి సమీపాన నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.4లక్షల కోట్లతో కొత్తగా నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్‌కు కూడా కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ రహదారి ఏపీఎస్‌ఈజెడ్, 180 పరిశ్రమల చుట్టూ ఉన్న ఇతర కీలక పారిశ్రామిక ప్రాంతాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగుల రోజువారీ రాకపోకలను సులభతరం చేస్తుంది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండల నివాసితులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గిస్తుంది. అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి ఇరుకుగా ఉండి తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతుండటంతో రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, యలమంచిలి టీడీపీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వర రావు, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దాం





- ఆ బాధ్యత కూటమిపై ఉంది
- అందుకే 94శాతం సీట్లతో విప్లవాత్మకమైన తీర్పు ఇచ్చారు
- దక్షిణాదిలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో పెద్దఎత్తున అభివృద్ధి
- అనకాపల్లి- అచ్యుతాపురం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్

యలమంచిలి (చైతన్యరథం): ప్రజల ఆశయాలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.. 151 సీట్లు 11కు దిగజారడానికి గత పాలకుల అరాచకమే కారణం.. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిపించేందుకే ఈ విప్లవాత్మకమైన ప్రజాతీర్పు ఇచ్చారు.. అరాచక పాలన నుంచి విముక్తి కోసమే గత ఎన్నికల్లో 94శాతం సీట్లు కూటమికి ఇచ్చారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళంలో ఇచ్చిన హామీమేరకు రూ.347కోట్ల అంచనా వ్యయంతో అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14కి.మీ.ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించానన్నారు. ఆనాడు ప్రజలు పెద్దఎత్తున నా సభలకు వస్తే స్టూలుపై నించుని మాట్లాడా. ఆనాడు ఇదే పోలీసు అధికారులు నా మైక్ లాక్కున్నారు. ఎన్నికల్లో అందరికీ దిమ్మతిరిగేలా తీర్పువచ్చింది. ఆనాడు ప్రజాప్రతినిధులను కలిసేందుకు ప్రజలకు అవకాశం ఉండేది కాదు. ఫేస్ బుక్‌లో పోస్టు పెడితే జైలుకు పంపారు. నాపై 23 కేసులు పెట్టారు, హోం మంత్రి అనితపై కూడా ఆనాటి ప్రభుత్వం 23కేసులు పెట్టింది. పులివెందులలో దళిత మహిళను హత్యచేస్తే చూడటానికి వెళ్తే కూడా ఆమెపై తప్పుడుకేసు పెట్టారు. డైనమిక్ లీడర్ అయ్యన్నపాత్రుడు ప్రజలతరపున పోరాడితే ఆయనపై నిర్భయ కేసు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టి నా ప్రజలు మా వెనుక ఉండి నడిపించారు. మాకు మీరు అండగా నిలిచారు. చంద్రబాబునాయుడిని 53 రోజులు అక్రమంగా నిర్బంధిస్తే ప్రజలు అండగా నిలబడ్డారని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

## కసితో పనిచేస్తున్నాం

రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమం, అభివృద్ధి చేయాలనే కసితో పనిచేస్తున్నాం. వృద్ధాప్య పెన్షన్ 4వేలు పెంచి ప్రతినెలా ఇంటికి వెళ్లి అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ అందించడంలేదు. అన్న క్యాంటీన్లను తెరిపించాం, ఉచిత గ్యాస్ సిలండర్లు అందిస్తున్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రెండునెలల్లో అందిస్తాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నాం. ఆనాడు అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డులో గోతులను స్కేలు పెట్టి కొలవాల్సి వచ్చింది, ఏ గుంతలో ఎప్పుడు పడతామో తెలియని పరిస్థితి. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోతులు పూడ్చడానికి నిధులు మంజూరుచేశాం. ఈ రోడ్డును 4లైన్ల రోడ్డుగా విస్తరిస్తానని యువగళంలో హామీ ఇచ్చాను. ఈ రోడ్డు కోసం మీ ఎమ్మెల్యే వెంటాడారు. ఆయన ప్రోద్భలంతో ఈ రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక్కడి ప్రజల షాపులు, ఇళ్లకు ఇబ్బంది లేకుండా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతారు. అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీమళ్లీ రావు, ప్రజలంతా సహకరించండి. ఎన్‌టీపీసీ గ్రీన్, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, బల్క్‌డ్రగ్ పార్కు మీ ప్రాంతానికి వస్తున్నాయి. వీటివల్ల పెద్దఎత్తున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయి. ఎంపీగా సీఎం రమేష్, ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్‌ను అఖండ మెజారిటీతో గెలిపించారు. ఆనాడు ప్రధాని మోదీ ఎన్నిసీట్లు వస్తాయని అడిగితే 22 గెలుస్తామని చెప్పా. ప్రమాణ స్వీకారం సమయంలో ప్రధాని వద్దకు వెళ్లి ఒకటి తక్కువ వచ్చినందుకు క్షమాపణలు కోరానని మంత్రి లోకేష్ తెలిపారు.

## అయిదేళ్లలో రూపురేఖలు మారుస్తాం

రాష్ట్రాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని ప్రధాని మోదీ భుజం తట్టారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక దక్షిణ భారతంలో లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నాం. అయిదేళ్లలో అనకాపల్లి, యలమంచిలి ప్రాంత రూపురేఖలు మార్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. టీడీపీ, కూటమి కార్యకర్తలు కసితో ప్రజలకోసం అహర్నిశలు కష్టపడాలి. ప్రతినెలా 1వతేదీన ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతలకు పెన్షన్ ఇవ్వాలి. గ్రామాల్లో సమస్యలను ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేసి పరిష్కరించాలని కూటమి కార్యకర్తలను కోరుతున్నా. గత అయిదేళ్లలో ప్రజలపై అడ్డగోలుగా కేసులు పెట్టారు. చంద్రబాబు ఇంటి గేటుకు తాళు కట్టారు. ఆయన రామతీర్థం వెళ్లేందుకు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే వెళ్లకుండా ఎస్పీనే టిప్పర్లు అడ్డుపెట్టారు. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాలకోసం మనం కలసికట్టుగా పోరాడాం. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేస్తే కలసి పోరాడదాం, సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామని పవనన్న చెప్పారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, యలమంచిలి టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్యబాబు, తదితరులు పాల్గొన్నారు.





# విశాఖలో మంత్రి నారా లోకేష్

# 60వ రోజు ప్రజాదర్బార్

## మంత్రిని కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు - అర్జీల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి హామీ





విశాఖపట్నం (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు విశాఖ పర్యటనలో సోమవారం ఉదయం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్(డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలుచేయకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి ...మంత్రి లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు.

విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్‌పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటైర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)లో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్‌రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీచర్స్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే సదరు స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి .. మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడాలని విన్నవించారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు.

ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

























# రేపే రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన

- పాల్గొననున్న నారా లోకేష్, అనంత్ అంబానీ
- నిరుపయోగ భూముల వాడుకతో రైతులకు లాభం
- రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళిక
- వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- కనిగిరిలో ఏర్పాట్లు పరిశీలించి సూచనలు




అమరావతి(చైతన్యరథం): రిలయన్స్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మొదటి కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్‌కు ఏప్రిల్ 2న శంకుస్థాపన జరగనుందని, మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అనంత్ అంబానీలు పాల్గొంటారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను సోమవారం ప్రత్యేకంగా పర్యవేక్షించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో పాటు రైతుల ఆర్థిక స్థితి మెరుగు పరచడానికి అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే నిరుపయోగంగా ఉన్న భూములను సీబీజీ ప్లాంట్ల నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. కౌలుకు ఇచ్చినా రూ. 4, 5 వేలు మాత్రమే వచ్చే భూములతో పాటు వేసిన పంట చేతికి కూడా రాని భూములను ఇందుకోసం గుర్తిం చినట్లు వివరించారు. ఇటువంటి భూములను కౌలుకు ఇస్తే రైతుకు రూ.31 వేలు, ప్రభుత్వ భూములకు రూ.15 వేలు వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. కౌలుకు ఇవ్వక పోయినా ప్లాంట్‌కు అవసరం అయిన గడ్డిని పండించి ఇచ్చినా... అన్నదాతకు ఆర్థిక లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ప్లాంట్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఉపాధి కలుగుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

### 500 ప్లాంట్లతో వేలాది మందికి ఉపాది

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపయోగమైన భూముల్లో సుమారు 500సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100టన్నుల కెపాసిటీతో ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్లాంట్ల నిర్మాణానికి సుమారు 5,000 ఎకరాలను కేటాయించామన్నారు. కనిగిరితో పాటు గిద్దలూరు, మార్కాపురం, దర్శితోపాటు కొండపిలోనూ ప్లాంట్ల నిర్మాణాలను చేపడతామన్నారు. 20 టన్నుల కెపాసిటీ కలిగిన ఒక్కో సాధారణ ప్లాంట్ నిర్మాణంతో సుమారు 250 నుంచి 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. దీనితో పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో వలసలు వెళ్లే అవసరం ఆ ప్రాంత ప్రజలకు ఇకపై తగ్గుతుందని చెప్పారు. మొత్తం ప్లాంట్ల నిర్మాణాలన్నీ పూర్తయితే వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడంతో పాటు, రైతులకూ ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన కార్యక్ర మంలో మంత్రి గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, పలువు రు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఆంగ్లంతోనే అభివృద్ధి అన్న అపోహ విడాలి

- మాతృభాషతోనే చైనా, జపాన్ దేశాలు ఎదిగాయి
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్రలో భాగస్వాములు కావాలి
- విద్యార్థులతో వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- సరస్వతీ విద్యామందిర్ భవనానికి శంకుస్థాపన

రేపల్లె/బాపట్ల జిల్లా(చైతన్యరథం): ప్రధాని మోదీ వికసిత్‌భారత్,ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా రేపల్లె రూరల్ మండలం చాట్రగడ్డ గ్రామంలో సనాతన వేదాంత నిష్టాశ్రమ సరస్వతీ విద్యామందిర్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మాతృభాషలో అధ్యయనం కొనసాగించాలని సూచించా రు. ఆంగ్ల భాషతో మాత్రమే అభివృద్ధి చెందగలమన్న అపోహను విడనాడాలని హితవు పలికారు. ఆంగ్లభాష కేవలం ఒక సమాచార మాధ్యమం మాత్రమేనని స్పష్టం చేశారు. జపాన్, చైనా వంటి దేశాలు తమ తమ మాతృభాషలోనే విద్య అభ్యసించి ఎదిగాయన్నారు. విద్యాదానం అన్నిదానాల కన్నా గొప్పదన్న సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించి సరస్వతీ విద్యా మందిర్ సంస్థకు శతాబ్ది కాలం క్రితమే ఇంత పెద్ద స్థలాన్ని విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్న వీరమాచినేని వీరాంజనేయ శాస్త్రి, మైనేని రాజగోపాలరావు, వెలగపూడి రామకృష్ణ, సీతారామయ్య సామాజిక సేవా దృక్పథం అభినందనీయ మని కొనియాడారు. దాతలు విద్యా సంస్థలకు సమకూర్చిన ఆస్తులను కబ్జా చేసే ప్రయత్నాలు గత ఐదేళ్ల కాలంలో పెరిగిపోయాయన్నారు. దీన్ని అంతం చేసి విద్యా, వైద్య సౌకర్యాల కోసం దాతలు ముందుకొచ్చే పరిస్థితి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంగ్ల భాషపై మోజుతో అనేక పాఠశాలలు మూతపడుతున్న తరుణంలో మూతపడిన ఈ పాఠ శాలను 2023లో పున:ప్రారంభించి ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తున్న యాజమా న్యానికి, అందుకు సహకరిస్తున్న గజపతిరావు వంటి విశ్రాంత ఉపాధ్యాయునికి తాను అభినందించారు. దీనిని విస్తరించే కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసిన యాజ మాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సరస్వతి విద్యా మందిర్ మాత్రు సంస్థ అయిన విద్యా భారతి సంస్థ దేశంలో 24,128 పాఠశాల లు నిర్వహిస్తోందన్నారు. ఇటీవల ఒక అమెరికన్ సంస్థ నిర్వహించిన ఇంపాక్ట్ స్టడీలో సరస్వతీ విద్యా మందిర్ సంస్థలు కొన్ని కోట్ల కుటుంబాలలో వెలుగులు నింపిన విషయం బయటపడిందన్నారు. రేపల్లె ప్రాంతంలో వైద్య సౌకర్యాల అభివృద్ధిపై తాను దృష్టి పెడతానని రెవెన్యూ మంత్రి అనగా ని సత్యప్రసాద్‌కు సత్యకుమార్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కమిటీ అధ్యక్షుడు, కరస్పాండెంట్ పి.రమేష్ చంద్ర, సరస్వతీ విద్యా పీఠం రాష్ట్ర కార్యదర్శి కొసం జగదీష్, పవర్ మేక్ రావూరు శ్రీనివాసరావు, సెక్రటరీ నార్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి చర్యలు

- ఆసుపత్రులకు 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- ప్రత్యేక నియామక ప్రక్రియలో భాగంగా ఎంపిక
- వచ్చే వారం అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల భర్తీ
- వైద్య మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో వేగవంతం




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో 20 ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సూపర్ స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి భారీఎత్తున చేపట్టిన ప్రత్యేక నియామక ప్రక్రియలో భాగంగా వివిధ విభాగాల్లో సూపర్ స్పెషలిస్ట్ అర్హత కలిగిన 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల పో స్టుల భర్తీకి వైద్య విద్య డైరెక్టరేట్ గత సోమవారం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. పత్రాల ధృవీకరణ తర్వాత, సంబంధిత విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు డీఎం, ఎంసీహెచ్ అర్హత కలిగిన 41 మంది వైద్యులను నియమించినట్లు డీఎంఈ నేడు ప్రకటించింది. స్పెషల్ డ్రైవ్ కింద ఈ 41 మంది సూపర్ స్పెషలిస్ట్‌లను నియమించ డంతో ఖాళీల్లో 25 శాతం మేర తగ్గింది. ఈ రిక్రూట్‌మెంట్‌కు ముందు మంజూరైన 365 సూపర్ స్పెషాలిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మొత్తం పోస్టుల్లో 166 పోస్టులు అంటే 45 శాతం ఈ ప్రత్యేక నియామకానికి ముందు ఖాళీగా ఉన్నాయి. గత ప్రభుత్వం చెప్పు కున్న దాని కంటే భిన్నంగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన సమీక్షలో సూపర్ స్పెషాలిటీ కేటగిరీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల మొత్తం 682 పోస్టుల్లో 341 పోస్టులు (మొత్తం పోస్టులలో 50% ) ఖాళీగా ఉన్నాయని వెల్లడైంది. దీంతో ఆందోళన చెందిన ఆరోగ్య మంత్రి ఖాళీలను భర్తీ చేయడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు గత వారం వాక్ ఇన్ ఇంటర్వ్యూను డీఎంఈ నిర్వహించింది. మంజూరు చేసిన 157 అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టుల్లో 79 పోస్టులు (50%) ఖాళీగా ఉన్నాయి. 160 ప్రొఫెస ర్ పోస్టులకు గాను 60% ఖాళీగా ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేయడానికి వచ్చే వారం అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తా మ ని వైద్య విద్య డైరెక్టర్ తెలిపారు. టెరిషరీ ఆరోగ్య సంరక్షణ రంగంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజీ, కార్డియో-థొరాసిక్ సర్జరీ, గ్యాస్ట్రో-ఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో-ఎంటరాలజీ, ఎండోక్రినాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, నియో-నేటాలజీ, పీడియా ట్రిక్ సర్జరీ, సర్జికల్ ఆంకాలజీ మరియు యూరాలజీ వంటి 12 విభాగాలలో సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రభుత్వం అందిస్తోంది. సూపర్ స్పెషాలిటీ వైద్యులకు నెలకు రూ. 30,000 అదనంగా ప్రోత్సాహకంగా ప్రభుత్వం చెల్లిస్తుంది.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- నూజివీడు ఈద్గాను మరింత అభివృద్ధి చేస్తాం
- రంజాన్ సందర్భంగా మంత్రి కొలుసు ప్రార్థనలు

నూజివీడు(చైతన్యరథం): మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రంజాన్ సందర్భంగా నూజివీడు ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నూజివీడు ఈద్గా అభివృద్ధికి త్వరలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని మసీదు అభివృద్ధికి త్రీ ఫేజ్ విద్యుత్ వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

మసీదు మత గురువుకు నెలసరి జీతం ప్రభుత్వం తరపున వచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ముస్లీమ్ సోదరులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించి చట్టసభల్లోకి పంపిన ఘనత టీడీపీదని పేర్కొన్నారు.

## బండ్లపల్లి ఈద్గాలో మంత్రి మండిపల్లి ప్రార్థనలు

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

రాయచోటి: ముఖ్యమంత్రి చంద్రబాబు మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా రాయచోటలోని బండ్లపల్లె ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముస్లింల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని, కూటమి ప్రభుత్వంలోనూ సంక్షేమ పథకాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం పదికాలాల పాటు ఉండేలా అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. పట్టణంలోని హిందూ, ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి జీవించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం మంత్రి ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాక్షలు తెలిపారు.

# త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్



- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రార్థనలు

కొండపి(చైతన్యరథం): పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషంగా ఉందని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. రంజాన్ సందర్భంగా సోమవారం కొండపి ఈద్గాలో ఆయన ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొండపిలో ఈద్గా నిర్మాణానికి నాడు టీడీపీ ప్రభుత్వం సహకరించింది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజంలకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు.

# పేదల సాధికారతే లక్ష్యంగా పీ4 విధానం

- వైసీపీ నేతల్లా దోచేసి విదేశాల్లో దోచుకోలేదు
- మంచి చేస్తుంటే ఓర్వలేకే సైకోల విమర్శలు
- సూపర్ 6, పీ4లకు ముడిపెట్టి తప్పుడు ప్రచారం
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): సూపర్‌సిక్స్, పీ4కు ముడిపెడుతూ తప్పుడు రాతలతో పీ4 కార్యక్రమంపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ మండిపడ్డారు. పీ4పై వైసీపీ సైకో మూకలు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు.. వారిలా ఇష్టాను సారంగా దోచుకుని విదేశాల్లో దాచుకోలేదు.. ప్యాలెస్‌లు కట్టుకుని పేదలను విస్మరించ లేదు.. అడ్డదిడ్డంగా అప్పులు చేస పథకాలు అమలు చేయకుండానే తోక పత్రికకు కోట్లు కట్టబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ కార్యక్రమం జరిగినా పాడుచేయడానికి వచ్చే మారిచు సుబాహుల్లా.. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఏ పని మొదలెట్టినా ఈ రాక్షసులు అడ్డుపడుతున్నారని.. వారికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

### పేదలు ఎదగాలన్న గొప్ప ఆలోచన

అశోక్‌బాబు మాట్లాడుతూ పేదలు పేదరికం నుంచి బయటపడేందుకు వారి సంక్షే మం కోసం చంద్రబాబు నాయుడు నిత్యం కృషి చేస్తున్నారు. అందులో నుంచి చంద్రబా బుకు పుట్టిన గొప్ప ఆలోచనే పీ4 విధానం. బిలో పావర్టీ లైన్ కింద ఉన్న కుటుం బాలను గుర్తించి వారిని ఆదుకునేందుకు తీసుకొచ్చిన మంచి విధానం పీ4 విధానం. సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా ఎందరో సేవామూర్తులు



సమాజ వికాసం కోసం గొప్ప గొప్ప సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామాల్లో బడులు, రోడ్లు, ఇళ్లు నిర్మాణం వంటి సాయక కార్యక్రమాలు చేపడుతున్నారు.

విప్రో, హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్ సంస్థల వంటి అధినేతలు ఇటువంటి సేవాకార్యక్రమాలకు పెద్దఎత్తున డొనేషన్లు ఇచ్చారు. వారి సోషల్ రెస్పాన్సిబులిటీ ద్వారా ఎన్నో కుటుంబాలు పేదరికం నుంచి పైకి వచ్చాయి. 25 లక్షలకు పైగా ఉన్న పేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకు వస్తే ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. విజన్ 2020పై గతంలో ఎన్నో విమర్శలు చేశారు. నేడు విజన్ 2020 ఫలితాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయి. విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్లే కార్యక్రమంలో భాగం గానే ఈ పీ4 విధానం తీసుకురావడం జరిగిందని చెప్పారు.

### జగన్‌లాంటి సైకోలకు అర్థం కాదు

జగన్ లాంటి సైకో వ్యక్తులు మాత్రమే ప్యాలెస్‌లు కట్టుకుని ప్రజలను విస్మరిస్తారు.. అంతర్జాతీయంగా చూస్తే వారెన్ బఫెట్, బిల్ గేట్స్ లాంటి ఎందరో గొప్ప వ్యక్తులు వారి ఆస్తిలో 80 శాతం పేదల కోసం డొనేట్ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాన్నే మన రాష్ట్రంలో ప్రారంభించారు. ఒక కుటుంబాన్ని దత్తత తీసుకొని వారి కాళ్లమీద వారు నిల బడే వరకు సాయం చేయడం అనేది గొప్ప మానవతా కార్యక్రమం. ఇలాంటివి ఏ1, ఏ2, ఏ3, ఏ4లకు అస్సలు అర్థం కాదు. పీ4పై విమర్శలు చేసే స్థాయి వైసీపీకి లేదు. వైసీపీ నేతల స్థాయి 11 సీట్లు మాత్రమే. అర్థం లేని విమర్శలతో వైసీపీకే నష్టం. ల్యాండ్ శ్యాండ్, వైన్ మైన్ అంటూ దేన్ని వదలకుండా దోచుకుని విదేశాల్లో దాచుకుంటు న్న వైసీపీ నేతలకు సమాజంలో అందరూ బాగుండాలన్న ఉద్దేశ మే లేదు. సమాజం బాగుం డాలి.. మన చుట్టుపక్కల వారు బాగుండాలని కోరుకునే వారే సంతోషంగా ఉంటున్నారని సైకాల జిస్టులు చెబుతున్నా రు. సమాజం నుంచి వచ్చిన సంపదను.. మళ్లీ సమాజం కోసం ఖర్చుపెట్టడం ద్వారా ఒక నవసమాజం తయారు అవుతుంది. దీన్ని అర్థం చేసుకోలేని వైసీపీ సైకోల కు మేము సమాధానం చెప్పాల్సిన అవసరం ఏముంది? పీ4 విధానం ఎంత శాతం అమలై నా.. అంత శాతం పేద రికం పోయేందుకు అవకాశం ఉంటుంది.. ప్రతి టీడీపీ కార్యకర్త దీని ని ముందుకు తీసు కెళ్లేందుకు కృషి చేయాలి. వెనుక బడిన ప్రాంతాల్లో ని ప్రజలపై దృష్టి పెట్టి అక్కడి పేదరికాన్ని దూరం చేసేందుకు సహకరించాలని కోరారు.

### నీలి పత్రికలో తప్పుడు రాతలు

నీలాయపాలెం విజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న కలిమి లేమిలు అంటే పేద కుటుంబాలను ఉన్నత కుటుం బాలు ఆదుకునేలా పీ4 విధానాన్ని చంద్రబాబు తీసుకు రావడం హర్షించాల్సిన విషయం. పీ4 విధానం అనగానే సాక్షిలో తప్పుడు రాత లు మొదలెట్టారు. పీ4 విధానం ఎక్కడ సక్సెస్ అవుతుందో అని బురదజల్లుతున్నారు. సాక్షికి కొత్త ఎడిటర్ వచ్చినా అబద్ధాలు రాయడం మానుకోవడంలేదు. సూపర్ 6, పీ4లు వేరు వేరు కార్య క్రమాలు. సూపర్ సిక్స్‌ను డైవెర్ట్ చేయడానికే పీ4 తీసుకువచ్చారం టూ అంబటి చెప్పడంవిడ్డూరంగా ఉంది. కార్యక్రమం మొదలెట్టాగానే నాశనం చేసేందుకు వచ్చే మారీచు సుబాహుల్లాంటి రాక్షసుల్లా ఏ మంచి పని మొదలెట్టినా.. వైసీపీ రాక్షస మూకలు అడ్డు తగిలేందుకు యత్నిస్తున్నారు. వైసీపీ నేత లు పెట్టిపోయిన అప్పులు ఈ పది నెలల్లో 30వేల కోట్లు తీర్చాం.. ఇవే డబ్బులు ఉంటే ఎన్నో సంక్షేమ పథకాలకు ఉపయోగపడేవి.రైతులకు పెట్టి పోయిన ధాన్యం బకాయిలు రూ.1674కోట్లు చెల్లించాం. విద్యార్థులకు చెల్లించాల్సిన బకా యిలు రూ.4వేల కోట్లు అప్పు



పెట్టి పోతే ఇప్పటికే మేము రూ. 1338 కోట్లు ఇచ్చాం. ఎన్టీఆర్ వైద్యసేవ కింద పెట్టిపోయి అప్పులు రూ.700కోట్లు తీర్చాం. ఉద్యోగులకు పెట్టిన బకా యిలు, కాంట్రాక్టర్లకు పెట్టి పోయిన బకాయిలు, పోలీసులకు చెల్లించాల్సిన బకాయిలు, రాజధాని రైతులకు ఇవ్వాల్సిన కౌవులు, ఎంఎస్‌ఎంఈలకు చెల్లిం చాల్సిన రుణాలు, చివరకు పిల్లలకు ఇచ్చే గుడ్లు చిక్కీలకు కూడా బకాయిలు పెట్టి పోతే మేము అధికారంలోకి వచ్చాక అప్పులు కట్టాం. ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలు రూ.33కోట్లు, ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఆయాలు వాచ్‌మెన్‌ల ఇచ్చే జీతాలు రూ.87 కోట్లు, నీరు చెట్టు బకాయిలు 2వేల కోట్లు ఇలా 30వేల కోట్లు వైసీపీ నేతలు పెట్టిపోయిన బకాయిలు చెల్లించాం. ఇంకా పొంతలేని రాతలు, అబద్ధపు మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు సిగ్గుండాలని హితవుపలి కారు. వైసీపీ 2019జూన్‌లో అధికారంలోకి వస్తే అమ్మఒడి 2020జనవరిలో దాన్ని అమ లు చేశారు. అదికూడా ఒక్కరికే ఇచ్చారు. అందులో ఒక సంవత్సరం ఎగనామం పెట్టారు. రైతు భరోసా,వసతి దీవెన,విద్యాదీవెన సంవత్సర కాలంపాటు ఇవ్వకుండా ముందే సాక్షిలో ఇష్టానుసారంగా యాడ్‌లు ఇచ్చుకుని డబ్బులు కొల్లగొట్టారు.. పథ కాలను సక్రమంగా అమలు చేయకపోగా మళ్లీ సిగ్గులేకుండా పేదల కోసం తీసు కొచ్చిన పీ4పై విషం చిమ్ముతారా? అని ప్రశ్నించారు. పేదలకు మేలు జరుగుతుంటే వైసీపీ నేతలకు కడుపులో మండుతుంది. దీన్ని ప్రజలు గమనించాలని సూచించారు.

జోన్ - 1
(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తోంది : మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం టెక్కలి నియోజకవర్గంకు చెందిన 14 మందికి రూ.14,73,550 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి వర్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంతబొమ్మాళిని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా : అచ్చెన్నాయుడు**

మండల కేంద్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసూకుంటానని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. సోమవారం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. దివంగత మహానేత కింజరాపు ఎర్రన్నాయుడు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలే, ఆశీస్సులు మెండుగా ఉన్నాయని నమ్ముతున్నాని అన్నారు. ఎర్రన్నాయుడు కృషి ఫలితంగా సంతబొమ్మాళిని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారని తెలిపారు. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి రహదారి పనులకు ఒకటి రెండు రోజుల్లో శంకుస్థాపన చేయడం జరుగుతుందని, నరసన్నపేట నుంచి వెంకటాపురం వరకు రూ.120కోట్ల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణ పనులు అతి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. టెక్కలి నౌపడ, వడ్డివాడ రైల్వే వంతెన పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే నియోజవర్గానికి 10 పదివేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయనుందని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు గాను 10వేల ఎకరాల్లో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని, మత్స్యకార భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అతి త్వరలోనే అమలు చేస్తున్నామని అన్నారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే శిరీష



రంపచోడవరం (చైతన్యరథం): అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ వ్యాఖ్యానించారు. సోమవారం అడ్డతీగల మండలం డి.రామవరం నుంచి వీరంపాలెం గ్రామం వరకు 3.2 కిలోమీటర్ల రోడ్డుకు రూ.2.47 అంచనాలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ మాట్లాడుతూ... రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలన్నా, ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తుందని, ఇక ముమ్ముందు రంపచోడవరం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వానికి కొత్త పనులను గుర్తించి నివేదికలు పంపించడం జరిగిందన్నారు. అనుమతులు రాగానే మరింతగా అభివృద్ధిపథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తామన్నారు. డి.రామవరం గ్రామంలో పార్టీ కార్యకర్తలు వెంకటరమణ, ఎస్.నాగమణి కుటుంబాలను ఎమ్మెల్యే శిరీష పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, బీజేపీ ప్రెసిడెంట్ రాజబాబు, బాలయోగి, జనసేన నాయకులు రాజేంద్ర, స్థానిక సర్పంచ్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో టీడీపీలోకి చేరిక



సాలూరు (చైతన్యరథం): పాగులచెన్నూరు, పట్టుచెన్నూరు, తోనం పంచాయతీ పరిధిలోని 250 కుటుంబాలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమం రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, "టీడీపీ ప్రభుత్వం ప్రజలకు న్యాయమైన పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో టీడీపీలో చేరుతున్నారు." అని అన్నారు. పార్టీలో చేరిన 250 కుటుంబాలు మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రానికి సరైన దిశా నిర్దేశం చేయగల సామర్థ్యం టీడీపీకి మాత్రమే ఉంది. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వం చంద్రబాబుదేనని, ఆయన అనుభవం, టీడీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఎలా ఉండేదో మేము చూశాం. అందుకే మేము ఈ పార్టీతో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరై, కొత్తగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అన్ని విధాలుగా అండగా ఉంటామని నేతలు హామీ ఇచ్చారు.

# పీఎంఈజీసీని వినియోగించుకోండి : మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): పీఎంఈజీపీ యూనిట్లను విని యోగించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ఆదివారం విజయనగరంలోని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో గంట్యాడ మండలానికి చెందిన నాలుగు పీఎంఈజీపీ యూనిట్లను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఆటోయూ నిట్ తాళాలు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పొందిన యూనిట్లను లాభదాయకంగా నిర్వహించి కుటుంబ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ పథకం కింద 35 శాతం మార్జిన్ మనీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాల రీపేమెంట్‌ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని లబ్ధిదారులను కోరారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి, సెర్ప్‌డీపీఎం హరేరామ్, ఏపీఎం సులోచనాదేవి, టీడీపీనాయకులు కొండపల్లి కొండబాబు, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ అర్జున్, గంట్యాడ టీడీపీ మండలా ధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు, విజయ్‌కుమార్, శాస్త్రి, రమేష్ పాల్గొన్నారు.

# నవరత్నాల వల్లే అప్పులపాలు : మంత్రి సుభాష్



అనపర్తి (చైతన్యరథం): జగన్ పెంచిపోషించిన నవరత్నాలే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాయని, అవే వారిని అధికారం నుంచి గెంటిపడేశాయని కార్మికశాఖ మంత్రి సుభాష్ అన్నారు. అనపర్తి మండలం రామవరంలో టీడీపీ నేత నల్లమిల్లి మనోత్రెడ్డి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు గొలుగూరి గౌతమి, నల్లమిల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొలుగూరి గోవిందరెడ్డి, మాజీ సర్పంచి గొలుగూరి భూలక్ష్మీ, వార్డు మెంబర్లు, మరో 50 కుటుంబాలు కలిసి టీడీపీ, బీజేపీలో చేరాయి. మంత్రి, ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి టీడీపీ, బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సభలో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీలో చెప్పింది వినడం తప్ప, ప్రశ్నిస్తే కేసులు పెడతారన్నారు. రాష్ట్ర ఆర్థిక మూలాలను సర్వనాశనం చేశారన్నారు. సుమారు 40 పరిశ్రమలను తన్నితరిమేశారన్నారు. 9 నెలల్లో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్, మంత్రి లోకేశ్ రాష్ట్రాన్ని సువర్ణాంధ్రప్రదేశ్‌గా చేయడానికి రూ.8 లక్షల కోట్లు తీసుకువచ్చారన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఎంపీపీ ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసీపీ నామినేషన్ కూడా వేయలేని దుస్థితికి చేరిందన్నారు. వైసీపీ పాలనలో తనను జైలుకు పంపించినా పోరాటమే చేశానన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త సిలిండర్‌కు దరఖాస్తు చేసుకోవాలి : నాదెండ్ల మనోహర్

సీతంపేట (విశాఖపట్నం): రాష్ట్రంలో 90 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ అందించామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సోమవారం విశాఖపట్నంలోని జనసేన నగర పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త సిలిండర్‌కి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలో భారీగా పెట్టుబడులు ఉత్తరాంధ్రకు రానున్నాయని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి కేంద్రం నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ లక్ష్యంతో ఉన్నారని చెప్పారు.




ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల నిర్మాణం ప్రభుత్వ ధ్యేయం : బొగ్గు

పోలాకి (చైతన్యరథం): గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి అన్నారు. కుసుమపోలవలస పంచాయతీ చీడివలస గ్రామాన్ని కలుపుతూ నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కుసుమపోలవలస నుంచి సుమారు 10 గ్రామాలను కలుపుతూ మూడు కిలోమీటర్ల పొడవున బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డోల జగన్, బైరి బాస్కరరావు, డోల ప్రసాదరావు, ఎంవీనాయుడు సర్పంచ్ తర్ర లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగపడే గ్రావెల్ రోడ్లకు మహర్దశ

- రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నా... సంక్షేమం, అభివృద్ధికి నిధులు కొరత లేదు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలతో పాటు రైతులను, వ్యవసాయ శాఖను గాలికి వదిలేసారని, ఎన్డీఏ ప్రభుత్వంలో రైతాంగానికి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని మంత్రి రామానాయుడు అన్నారు. సోమవారం యలమంచిలి మండలం రెండు గ్రామాల్లో నాలుగు పంటకాలవ గ్రావెల్ రోడ్లకు రూ.1.15 కోట్లతో ఆడవిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుండి లోపల శ్మశానం దగ్గర ఫీల్డ్ బోది నెం.35 కొంతేరు ఛానెల్‌పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన, మేడపాడు గ్రామంలో యలమంచిలి రోడ్డులో పెంకిటిశాల వద్ద మేడపాడు బ్రాంచి ఛానెల్‌పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన చేశారు. మేడపాడు గ్రామంలో శిరగాలపల్లి రోడ్డులో ఓ.హెచ్.ఎస్.ఆర్. వద్ద మేడపాడు బ్రాంచిఛానెల్‌పై గ్రావెల్ రహదారికి శంఖుస్థాపన, మేడపాడు గ్రామంలో దొడ్డిపట్ల రోడ్డులో పెనుమర్రు రోడ్డుకు ఎదురుగా ఇటుకుల బట్టి వద్ద మేడపాడు బ్రాంచి ఛానెల్‌పై గ్రావెల్ రహదారులకు మొత్తం నాలుగు పనులకు భూమి పూజలు, శంఖుస్థాపన శిలాఫలకాలను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా వేయలేకపోయిందని, గ్రావెల్ రోడ్లు మాకు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులు మంత్రి రామానాయుడుని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పంటలు పండించుకునుటకు, పండిన పంట ఇంటికి తీసుకుని వచ్చుటకు గ్రావెల్ నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో పంటల కాలువల 100 గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి, లాభసాటి వ్యవసాయాన్ని రైతులుకి అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసి, వ్యవసాయ శాఖను మూతవేశారని అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదని, వ్యవసాయం, రైతులను గాలికి వదిలేసారని అన్నారు. చంద్రబాబునాయుడు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నామని రానున్న రోజుల్లో రైతులకు మంచిరోజులు రాబోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం నుంచి నేడు కాలువలు డ్రైన్లలో పూడికైతే తొలగింపు మెయింటినెన్స్ వంటి పనులతో వ్యవసాయాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రైతులకు చెల్లించాల్సిన రూ.1,674 కోట్ల బకాయిలు ఎగ్గొడితే చంద్రబాబు చెల్లించి, రైతులను ఆదుకున్నామని అన్నారు. చంద్రబాబు సమాజంలో మార్పు, పేదరిక నిర్మూలన కోసమే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి సహకారాలు అందించాలని మంత్రి రామానాయుడు అన్నారు.

# విజయవాడ - హైదరాబాద్ మార్గంలో వాహనదారలకు గుడ్ న్యూస్




కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అ మలులోకి రానున్నాయి. రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చువుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్‌ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

# ఫిలడెల్ఫియాలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు... పాల్గొన్న ప్రముఖులు

ఫిలడెల్ఫియా (చైతన్యరథం): టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. శతపురుషుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెన్సిల్వేనియా రాష్ట్రంలో, ఫిలడెల్ఫియా ప్రాంతంలోని వ్యాలీ ఫోర్జ్ నేషనల్ హిస్టారికల్ పార్క్ లోని చారిత్రాత్మక కట్టడం నేషనల్ మెమోరియల్ ఆర్చ్ ప్రాంగణంలో మార్చ్ 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకుని పలువురు రాష్ట్ర టీడీపీ నాయకులు ఎన్టీఆర్ సేవలను కొనియాడుతూ, నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకెళ్తుందని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఎందరో నాయకులకు స్ఫూర్తి ప్రధాత చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో మనమందరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలదండేసి, కేక్ కట్ చేసి ఫిలడెల్ఫియా ఎన్నారై టీడీపీ సభ్యులు తెలుగు దేశం పార్టీపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవికుమార్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, ఫిలడెల్ఫియా ఎన్నారై టీడీపీ నాయకులు పాల్గొని జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు.

# ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేయాలి

- కుటుంబ సాధికార సారధులను నియమించాలన్న ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేసేలా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ బాధ్యత తీసుకోవాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ తెలిపారు. సోమవారం సాయంత్రం గోరంట్ల వారి కార్యాలయం నందు ధవళేశ్వరం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ... మన నియోజకవర్గంలో 57 వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని, సభ్యత్వలను బూత్ వారీగా విభజించి 264 బూతులకు బూతు వారీగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి కార్డు పంపిణీ జరిగేలా క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అలానే కుటుంబ సాధికార సాధులను నియమించాలని, ప్రతి 60 మంది ఓటర్లకు ఒక మహిళ ఒక పురుషుడు సాధికార సభ్యులుగా నియమించాలని తత్వారగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, ధవళేశ్వరం గ్రామ అధ్యక్షులు పండూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు, తలారి మూర్తి, నీలి కోటేశ్వరరావు, ఏకబాబు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇన్‌ఛార్జులు మరియు ఐటీడీపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పెట్టడు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యం

- జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు



జగ్గంపేట (చైతన్యరథం): స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన దిడ్డి వెంకట్రారాజు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు చక్రవర్తి, వెంకట్రారాజు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్‌ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టీడీపీ నాయకులు కార్యకర్తల సహకారంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు గెలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తెలగ రెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, దేగల సత్తిబాబు, తెలగ రెడ్డి ప్రకాష్, దొమ్మ శ్రీను, వల్లభ శెట్టి కోటేశ్వరరావు, అర్జీ రాంబాబు, తణుకు దుర్గారావు, చింతపల్లి భద్రం, కాపుగంటి బాబులు, దార్లంక నూకరాజు మల్లేపల్లి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జన్మభూమి అప్‌డేటెడ్ వెర్షన్ పీ4 : మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): "తెలుగు సంవత్సరాది ఉగాది నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 విధానానికి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వరమనే చెప్పాలి. ఇలాంటి విభిన్నమైన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారు. 1999లో సమైక్య రాష్ట్ర సీఎంగా ఆయన ప్రకటించిన జన్మభూమి, 2014లో గ్రామాల దత్తత స్వీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి. జన్మభూమి పథకం ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లింది. తమజీవితాలను బాగుచేసిన గ్రామాలు, ప్రాంతాల రుణం తీర్చుకోవడానికి ప్రవాసాంధ్రులు, పారిశ్రామికవేత్తలు, ఎంతోమంది ధనవంతులు ఉత్సాహంగా జన్మభూమిలో భాగస్వాములయ్యారు. ఆనాటి జన్మభూమి పథకం అప్ డేటెడ్ వెర్షనే పీ4. గతంలో జన్మభూమి పథకంతో గ్రామాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. ప్రభుత్వ తోడ్పాటు, దాతల సహకారంతో మంచినీటి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజ్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంగన్ వాడీ కేంద్రాలు, వీధిదీపాల ఏర్పాటు వంటి వాటితో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టింది. గ్రామాల దత్తత కార్యక్రమం కూడా ప్రజల మనసులు గెలుచుకుంది. తాను ప్రకటించిన పథకంలో తానే భాగస్వామిగా మారి. నాటి సీఎం హోదాలో చంద్రబాబు విశాఖ జిల్లాలోని ఏజెన్సీ గ్రామం పెదలబుడును దత్తత తీసుకున్నారు. ఆయన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ భువనేశ్వరి తన తల్లి సొంతూరు కొమరవోలును, నారాలోకేశ్ ఎన్టీ ఆర్ స్వగ్రామమైన నిమ్మకూరును దత్తత తీసుకున్నారు. వారిబాటలో ఎంతోమంది ప్రముఖులు, రాజకీయనాయకలు తమకు నచ్చిన గ్రామాల పురోగతికి కృషిచేశారు.

**పేర్లు, డబ్బు పిచ్చితో గత ప్రభుత్వం పల్లెల్లో అభివృద్ధి ఆనవాళ్లే లేకుండా చేసింది**

తాజాగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన పీ4 ఆ పథకాలకు నూతన రూపమనే చెప్పాలి. టీడీపీప్రభుత్వంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రాష్ట్ర నాయకత్వం బాటలోనే నడిచిన గ్రామ, మండల వైసీపీ నేతలు తమస్వార్థ ప్రయోజనాలకోసం పల్లెల్లో అభివృద్ధి ఆనవాళ్లే లేకుండా చేశారు. డబ్బు, పేర్ల పిచ్చితో ప్రజలకు ఉపయోగపడే భవనాలు, వ్యవస్థల్ని పూర్తిగా నీరుగార్చారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి, అనాలోచిత విధానాలతో కళతప్పిన గ్రామాల్ని, బీదరికంతో మగ్గుతున్న కుటుంబాలను తిరిగి గాడిలో పెట్టాలన్న సదాశయంతోనే చంద్రబాబు పీ4 ప్రకటించారు.

**సంపన్నుల సాయం, ఔదార్యంతో.. పేదకుటుంబాల్లో కొత్త వెలుగులు రానున్నాయి..**

అమరావతి వేదికగా ముఖ్యమంత్రి పీ4కు కార్యరూపం ఇవ్వడం, లబ్ధిపొందే పేదల కుటుంబాలను బంగారు కుటుంబాలని, సేవకులు, దాతల్ని మార్గదర్శకులని చెప్పడం ద్వారా తన ఆలోచన ఏమిటో, దాని ఫలితాలు ఎలా ఉంటాయో స్పష్టంగా వెల్లడించారు. సంపన్నుల సాయం ఔదార్యంతో, సమాజంలోని అట్టడుగు వర్గాలు ఆర్థికంగా బలపడేలా చేస్తామని ఉగాది పర్వదినాన ఆయనచేసిన ప్రకటన, పేద బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో సంతోషం నింపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 40లక్షల కుటుంబాలను ప్రభుత్వం పీ4కు అర్హతకలిగినవిగా గుర్తించింది. ప్రభుత్వం నేరుగా ఆయా కుటుంబాలతో అనుసంధానం కాకుండా, లబ్ధిదారులకు, సంపన్నవర్గాలకు మధ్య వారధిగా ఉండి పర్యవేక్షిస్తుంది. తద్వారా దాతలకు, లబ్ధిదారులకు సంతృప్తి కలిగేలా పీ4ను అమలుచేస్తుంది. ఈ ప్రక్రియలో ప్రభుత్వం నుంచి ఎవరిపై ఎలాంటి ఒత్తిడి లేకపోవడం మరో ఉపయోగం. కుటుంబాలు, దాతలు వారికైవారే స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా పీ4లో భాగస్వాములై, తమ జీవితాలకు సార్థకత చేకూర్చుకోవచ్చు.

**పీ4 విధానం విజయవంతమై ఓట్లు రావని గ్రహించే వైసీపీ విమర్శలు..**

పీ4 విధానం విజయవంతమవుతుంది..ఆ పై పేద కుటుంబాలు తాము విసిరే ఓట్ల వలలో చిక్కుకోరనే భయంతో జగన్ అండ్ కో తమ నోటికి పనిచెప్పారు. ప్రపంచం మొత్తం అభిమానించే నాయకత్వ లక్షణాలు, దూరదృష్టి ఉన్న నాయకుడిని, ఆయన ఆలోచనల్ని తప్పు పట్టడం తప్ప, వైసీపీనేతలకు మరేమీ తెలియదని ప్రజలకు కూడా అర్థమైంది. వైసీపీ విమర్శలు ఒక రకంగా పేదల జీవితాలు మార్చే %ీ%4 విధానానికి తగిన ప్రచారం కల్పిస్తాయి." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన... ఫలితాలు ఎప్పుడంటే



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మార్చి 31వ తేదీతో పరీక్షలు ముగియనుండగా.. ఆరోజు రంజాన్ పండగ సెలవును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఈ రోజు జరగవల్సిన సాంఘిక శాస్త్రం పబ్లిక్ పరీక్షను ఏప్రిల్ 1న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మార్చి 31న రంజాన్ పండుగ సందర్భంగా సెలవు నేపథ్యంలో సాంఘిక శాస్త్రం పరీక్షను ఏప్రిల్ 1న నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు మారిన పరీక్ష తేదీని అన్ని విభాగాలకు తెలియజేయాలని వీడియో కాన్ఫరెన్సులో అధికారులకు ఆయన సూచించారు. ఇక మార్చి 28న జరిగిన జీవశాస్త్రం పరీక్షలో చిత్తూరు జిల్లాలో ఓ విద్యార్థి కాపీ కొడుతూ పట్టుబడగా.. ఆ విద్యార్థిని అధికారులు డిబార్ చేశారు. ఇన్విజిలేటర్‌ను సైతం సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు మూల్యాంకనం జరుగుతుంది. అలాగే ఏప్రిల్ 3 నుంచి 7 వరకు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ పరీక్షా పత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాల్లో మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అసిస్టెంట్ ఎగ్జామినర్స్ ఆయా రోజుల్లో రోజుకు 40 పేపర్ల చొప్పున మూల్యాంకనం చేస్తారు. మూల్యాంకనం చేసిన పత్రాల పునఃపరిశీలనలో మార్కుల తేడాలు వస్తే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలతోపాటు జరిమానా విధిస్తామని, కేంద్రాల్లో సెల్‌ఫోన్లను పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు జవాబు పత్రాల మూల్యాంకనం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదేశించారు. ఇక పదో తరగతి ఫలితాలు ఏప్రిల్ నెల చివరి నాటికి వెలువరించే అవకాశం ఉంది.

## ఏపీ, తెలంగాణ ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. 32 రైళ్లు రద్దు, 11 దారి మళ్లింపు

రైల్వే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రాకపోకలు సాగించే 32 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. అంతేకాకుండా.. 11 రైళ్ల మార్గాలను కూడా మారుస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది. సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలోని కోటార్లియా స్టేషన్‌లో ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీని కారణంగా రెండు రైళ్లను రద్దు చేస్తున్నారు. సికింద్రాబాద్-దర్భాంగా (17007) రైలు ఏప్రిల్ 8, 12, 15, 19, 22 తేదీల్లో రద్దు చేస్తున్నట్టు ప్రకటించగా.. దర్భాంగా-సికింద్రాబాద్ (17008) రైలు ఏప్రిల్ 11, 15, 18, 22, 25 తేదీల్లో రద్దు చేసింది దక్షిణ మధ్య రైల్వే. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు కోరారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు జరగనున్నాయి. విజయవాడ డివిజన్‌లో కాజీపేట-కొండపల్లి సెక్షన్‌లో థర్డ్ లైన్ పనులు కూడా జరుగుతున్నాయి. దీని కారణంగా కొన్ని రైళ్లను రద్దు చేశారు.

## అగ్నిప్రమాద బాధితులకు శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం




వినుకొండ (చైతన్యరథం): బొల్లాపల్లి మండలం గరికపాడు, వినుకొండ మండలం పెదకంచర్లలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద దుర్ఘటనల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కుటుంబ ఆధ్వర్యంలోని శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆపన్న హస్తం అందించింది. ఇళ్లు, ఆస్తులు బూడిదై నష్టపోయిన బాధితులకు ఆర్థిక సాయంతో పాటు జీవనాధారాన్ని కల్పించేందుకు అండగా నిలిచింది. పెదకంచర్ల గ్రామానికి చెందిన ఒంటేరు బాలకోటేశ్వరరావు కుటుంబం అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయింది. వారికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ తరపున స్వయంగా సాయం చేశారు. వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులతో పాటు ఆర్థిక సహాయం అందజే శారు. గరికపాడు గ్రామానికి చెందిన కొక్కర వీరాంజీ కుటుంబానికి కూడా రూ.5,000 నగదు సాయంతో పాటు వంట సామగ్రి, బియ్యం, దుస్తులు, నిత్యావసర సరుకులు అందించారు. వారికి ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి స్వయంగా ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, "అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలవడం కనీస బాధ్యత అని.. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా ఈ కుటుంబాలకు సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. కష్ట సమయంలో అండగా నిలిచిన జీవీ ఆంజనేయులు, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్‌కు బాధిత కుటుంబాలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, మాదాల చిరంజీవి, రామినేని ఆంజనేయులు, ముత్తినేని హనుమంతరావు, దొడ్ల నాగరాజు మాజీ సర్పంచ్, ముక్కంటి వైస్, ముక్కంటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయాల సమస్యలను పరిష్కరిస్తాం

- **కేంద్రమంత్రి పెమ్మసానిని కలిసిన టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్**
- **బిఎస్ఎన్ఎల్ టిప్ ఆపరేటర్లకు పెమ్మసాని భరోసా**



గుంటూరు (చైతన్యరథం): "బిఎస్ఎన్ఎల్ సేవలలో సంబంధించి తరచూ తలెత్తుతున్న అంతరాయాలను, ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి టెలికం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లకు సమస్య లేకుండా పరిష్కరిస్తాను." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్ నుంచి అందిస్తున్న ఇంటర్నెట్ (బ్యాండ్ విత్) సమస్యలు, ప్రసారాల అంతరాయాలు, బిల్ పేమెంట్లు తదితర అంశాలపై నిత్యం తలెత్తుతున్న సమస్యలను బిఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కేంద్ర మంత్రికి ఆయన కార్యాలయంలో ఆదివారం కలిసి వివరించారు. స్పీడ్ ఇష్యూస్ తో పాటు చెన్నై - విజయవాడ లైన్ లో మల్టీపుల్ లైన్ల మధ్యన తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు విఫలమవుతున్నారని అలాగే బ్యాక్ ఎండ్ లోని బ్యాండ్ విత్ ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా సౌకర్యాలు మెరుగుపరచడంలో విఫలమవుతున్నారని ఆపరేటర్లు వివరించారు. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, పనిచేస్తున్న ఆపరేటర్లను కాదని, కొత్తగా ఆపరేటర్లను ఏర్పాటు చేసిన గుంటూరు జిల్లా ఉన్నతాధికారిపై ఈ సందర్భంగా ఆపరేటర్లు ఫిర్యాదు చేశారు. సమస్యలను పూర్తిగా తెలుసుకున్న పెమ్మసాని స్పందిస్తూ తక్షణమే బిఎస్ఎన్ఎల్ సిజిఎం శేషాచలంతో ఫోన్లో మాట్లాడారు. టిప్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ అడిగారు. సజావుగా పనిచేసే ఆపరేటర్లను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, న్యాయబద్ధంగా వాళ్ళకి అందించాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని, బిల్లులు చెల్లింపుల విషయంలో పారదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా పెమ్మసాని అధికారులకు సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో మోనిటరింగ్ సిస్టమ్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడ తప్పు జరుగుతుందో వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని, ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం టిప్ ఆపరేటర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ఎవరికి అన్యాయం జరగబోదని, న్యాయబద్ధంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా ఆపరేటర్లకు అందాల్సిన సౌకర్యాలను అందించేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిప్ స్టేట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రటరీ సి.హెచ్ ప్రవీణ్, ట్రెజరర్ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగంలోకి నిరుపయోగ భూములు

**రేపు మంత్రి లోకేష్, అనంత్ అంబానీ రాక, బయోగ్యాస్ ప్లాంట్‌కు శంకుస్థాపన**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఉగ్ర, అశోక్**

కనిగిరి, (చైతన్యరథం): నియోజకవర్గం, పీసీ పల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు



ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో కలిసి సభా ప్రాంగణాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, శంకుస్థాపన కార్యక్రమానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధివిధానాలపై మంత్రి గొట్టిపాటి రవికుమార్‌దిశానిర్దేశం చేశారు. సీబీజీ తొలి ప్లాంట్‌కు లోకేష్, అనంత్ అంబానీ శంకుస్థాపన చేస్తారని మంత్రి గొట్టిపాటి చెప్పారు. రాష్ట్రంలో 500 ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ ముందుకొచ్చిందన్నారు, త్వరలో మార్కాపురం, గిద్దలూరు, దర్శిలోనూ సీబీజీ యూనిట్లు నిరుపయోగంగా ఉన్న భూములకు వినియోగంలోకి తెస్తున్నామన్నారు. ప్రభుత్వ భూమికి ఎకరానికి రూ.15 వేలు, ప్రైవేట్ భూమికి రూ.31 వేలు కౌలు నిర్ణయమయిందన్నారు. ఈ పెట్టుబడులతో ప్రకాశం జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

# కావలిని కనకపట్నంగా అభివృద్ధి చేస్తా

**అమ్మవారి తిరునాళ్లలో ఎమ్మెల్యే దగుమాటి**

కావలి, (చైతన్యరథం): కావలిని కనకపట్నం చేయడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి కావలి పట్టణంలో లత హాల్ సెంటర్లో శ్రీ గంగ భవాని అమ్మవారి తిరుణాళ్ళలో భాగంగా శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు, పట్టణ ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ గంగ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. మోడీ,సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ గారి ఆశీస్సులతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు నా వెంట ఉన్నారన్న నమ్మకంతో చంద్రబాబు అడిగిన వనరులు అన్నీ సమకూరుస్తున్నారని అన్నారు. వేసిన ఓటు వృధా కాకుండా మంచి పాలన అందిస్తానని,కావలిని కాపు కాస్తానని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పెద్దపవని రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.అలాగే లతా హాల్ సెంటర్లో ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు శ్రీకారం చుట్టపోతున్నామని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉత్సవాల సమయంలో ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాన్ని అందిస్తున్న శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే



అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నమ్మకాన్ని నిరబెడతా

**జి నరసింహ యాదవ్**

తిరుపతి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తనకు ఇచ్చిన పదవులకు వన్నె తెచ్చేలా చేశానని రాష్ట్ర యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటినుండి నేటి వరకు పార్టీ ఆదేశానుసారం, రాష్ట్రస్థాయి పదవులు, జిల్లాస్థాయి పదవులే కాకుండా పార్టీ పరిశీలకులుగా కూడా వివిధ ప్రాంతాలలో పనిచేశానన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటించానన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాయంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో ఒక్కసారి కూడా మీటింగ్ నిర్వహించినట్లుగా రుజువులు లేవని, మినిట్ బుక్ కూడా నిర్వహించిన దాఖలాలు లేవని అన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

**సీఎం చంద్రబాబుతోచర్చలు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా లోని ఈద్గా నందు జరిగిన ఈద్ కి నమాజ్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మానవాళి కోసం ప్రపంచ హితం కోసం



30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి ప్రపంచ దేశాలన్నీ ప్రజల కోసం ప్రార్థనలు చేశాయని తెలిపారు. మయన్మార్, ఇండోనేషియాలో వచ్చిన భూకంపాలు మనం చేసిన పాపాల మూలానేనని అన్నారు. ప్రపంచంలో మతకలహాలు ఎక్కువైపోయాయని, ఒకరి వ్యక్తిగత జీవితాల్లో మరొకరి జోక్యం ఎక్కువైపోయిందని పేర్కొన్నారు. వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుపై చంద్రబాబుతో చర్చిస్తున్నామన్నారు. ముస్లిం సమాజంపై ఈగ కూడా వాల్లకుండా చూసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ముస్లింలను రక్షించుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. వక్ఫ్ బిల్లుకు సవరణలు పూర్తిగా బయటకు రాలేదని, ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరని వెల్లడించారు. చంద్రబాబుతో మరోసారి మాట్లాడి వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలో తీసుకొస్తామని భరోసా కల్పించారు.

# అభాగ్యురాలికి ఆర్థిక సాయం

**అందజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

సీతారాంపురం, (చైతన్యరథం): సీతారాంపురం మండలం కేంద్రంలోని కె నారాయణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ తమ ఇబ్బందులను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వైద్యం చేయించుకోవాలని తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా ఎంతోమంది అభాగ్యులను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే ఆదుకున్నారని స్థానిక నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# గ్రామ సమస్యలపై సమావేశం

**స్థానికులతో మాలేపాటి చర్చలు**

దగదర్తి, (చైతన్యరథం): మండలం, చెన్నూరు గ్రామ సమస్యలపై సోమవారం మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు అక్కడి వారితో సమావేశమయ్యారు. చెన్నూరు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీరితోపాటు నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతలు పందల రమణమ్మ, నిజాం అంకబాబు, సిహెచ్ సీనయ్య, మర్లపాటి కృష్ణయ్య, అద్దంకి రమణయ్య, గుంటూరు రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.



# శ్రీకాళహస్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ముస్లీంల ప్రార్ధనలు**

**చరవాణి ద్వారా ఎమ్మెల్యే బొజ్జల సందేశం**

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): శ్రీకాళహస్తిలో రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు. పెద్దమసీదు, చిన్నమసీదు, కుమారస్వామి తిప్పవీధి తదితర ప్రాంతాల్లోని మసీదులు, ఈదులగుంట ఈద్గా, అయ్యలనాయుడు చెరువులోని ఈద్గాతోపాటు పలు పవిత్ర ప్రదేశాల్లో ముస్లీం సోదరుల ప్రార్ధనలు జరిగాయి. ఆయా ప్రార్ధనల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని విషయాలను వెల్లడించారు. అనంతరం ముస్లీం సోదరులు, సోదరీమణులు ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. నియోజవకర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేక సమావేశం ఉండడంతో ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయారు. అందుకు పరిస్థితిని అర్ధం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చరవాణీ ద్వారా ఎమ్మెల్యే తన సందేశాన్ని వినిపించారు.

# టీడీపీతోనే మైనార్టీలకు రక్షణ

**రంజాన్ వేడుకల్లో డాక్టర్ కడియాల లలిత్ సాగర్**

దర్శి, (చైతన్యరథం): రంజాన్ సందర్భంగా కురిచేడు రోడ్డులోని ఈద్గా మైదానం వద్ద జరిగిన నవాజ్ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని మైనార్టీల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అడిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ కడియాల లలిత్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని ముస్లిం సోదరులు, షేక్ మౌలాలి, కౌన్సిలర్ వలిబాబు, సుభాని, అల్లాబక్షు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, చిన్న, వాసు, సానే సుబ్బయ్య, సంగా తిరుపతిరావు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చిరంజీవి, చాతరాసి కొండయ్య, బ్రహ్మయ్య తదితర నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# అరాచక శక్తులపై ఉక్కుపాదం

## మంత్రి సవిత హెచ్చరిక

పెనుకొండ, (చైతన్యరథం): రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి సమాజంలో అల్లకల్లోలం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వీ రత్నకు మంత్రి సవిత ఆదేశించారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య గాయపడి, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. లింగమయ్య మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా, మార్గం మధ్యలో మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘర్షణలో లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందుకున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తావే లేదన్నారు. అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని



హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సమాజంలో అశాంతికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రత్నను మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి గాసిప్ లూ నమ్మొద్దని, ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించాలని మంత్రి సవిత కోరారు.

# సమస్యల పరిష్కారానికే తొలి ప్రధాన్యం

## గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడకూడదు : మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత అని మంత్రి సవితమ్మ అన్నారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు, గుడిపల్లి, తుంగోడు, వెలిదడకల, నడింపల్లి పంచాయతీలోని నాయకులతో మంత్రి సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసామని మిగిలిన సమస్యలను ప్రధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కురబ లింగయ్య కుటుంబానికి మంత్రి సవిత ఓదార్పు

రామగిరి, (చైతన్యరథం): మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్య గ్రామంలోని వ్యక్తిగత కారణాలతో గొడవపడి చికిత్స పొందుతూ మరణించగా భౌతిక కాయాన్ని అనంతపురం ఆస్పత్రి నుండి సొంత గ్రామమైన పాపిరెడ్డి పల్లి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మంత్రి సవిత పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణ ఇలాకాలో ఘనంగా రంజాన్ వేడుకలు

## ప్రార్థనల్లో పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు వడ్డే అంజినప్ప

హిందూపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినధ్యం వహిస్తున్న హిందూపురంలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, ఖురాన్ పఠనం,



ప్రార్థనలతో ఈ రంజాన్ మాసం పూర్తి చేసుకొన్న ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం పూర్తిగా క్రమశిక్షణ తో కుడుకున్నదని మితాహారం ఉపవాసం శారీరిక మానసిక రుగ్మతుల తొలగించే అద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక జీవన విధానమని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అవలంబిస్తే విధానాలు దానగుణం, దయాగుణం సమాజంలో మార్పులకు అద్దం పడుతుందని తెలిపారు. అందరికీ ఆ అల్లా ఆయురారోగ్యాలు ప్రసాదించి, మీరు అనుకున్న అన్ని పనులను నెరవేర్చాలని మనసారా కొరుకుంటున్నానని వెల్లడించారు. మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్, ఎన్‌బీకే ఫ్యాన్స్ అధ్యక్షుడు హెచ్‌ఎన్ రాము, అంజాద్, సనవల్ల, టీడీపి నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
## ఈదాల్లో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న టీడీపీ నేతలు
## అనంతలో ఘనంగా రంజాన్ పండుగ

అనంతపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. నగరంలో సోమవారం రోజు రంజాన్ పండుగల జరిగింది. ముస్లిం సోదరీ సోదరీమణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని డ్రైవర్స్ కాలనీలోని ఈద్గాతో పాటు పలు చోట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు ఈ ప్రార్థనల్లో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారామ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుందర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ గౌస్ మోహిద్దిన్ తో పాటు ఇతర అర్బన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్



పర్వదినం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ.. దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారని వారిపై అల్లా దయ, కృప ఉండాలని ఆకాంక్షించారు. అర్బన్ నియోజవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక..వారి కోసం గతంలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్ కేటాయించారన్నారు. త్వరలోనే వారు ఆశించిన విధంగా అన్ని పథకాలు అమలవుతాయన్నారు. ఈ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కార్పొరేటర్ జనబలం బాబా, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, రాయలసీమ వలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ముస్తాక్, జోగి రాజేంద్ర, మైనార్టీ నాయకులు ఇషాక్, మణికంఠ బాబు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, నూర్ మహమ్మద్, చెక్క నాగేంద్ర, టిడిపి నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

## కార్యక్రమంలో మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్

నంద్యాల, (చైతన్యరథం): నంద్యాలలోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్‌లో మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ చేతుల మీదుగా , సొంత నిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణం పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు. తద్వార నంద్యాల నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మరింత ప్రత్యేకమైంది. ఈ తోఫాలో ఒక నెలకు సరిపడా 10 రకాల నిత్యావసర సరుకులు ఉండగా, వేలాది మంది లబ్ధిదారులకు అందజేయడం ద్వార రాష్ట్ర మంత్రివర్యులు ఎన్‌ఎండీ ఫరూక్ కుటుంబం ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వులు నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.





# ఎవరీ నిధి తివారీ...

## చిన్న వయసులోనే ప్రధాని ప్రైవేట్ సెక్రటరీ



యువ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు కేబినేట్ అపాయింట్‌మెంట్ కమిటీ నిధి నియామకాన్ని ఆమోదించింది. ఇక, నిధి గురించిన వ్యక్తిగత విషయాలకు వస్తే..నిధి తివారీ 2013లో సివిల్ సర్వీస్ ఎగ్జామ్ రాశారు. అందులో 96వ ర్యాంకు తెచ్చుకున్నారు. ఆమెది వారణాసిలోని మెహ్మూర్‌గంజ్.. 2014 ఎన్నికల్లో నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి గెలిచి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె 2022నుంచి ప్రధాన మంత్రి కార్యాలయంలో పని చేస్తున్నారు. ఓ సంవత్సరం పాటు అండర్ సెక్రటరీగా పనిచేశారు. తర్వాత 2023, జనవరి 6వ తేదీన ప్రధాని కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. 2013లో సివిల్ సర్వీస్ పరీక్షపాసవ్వటానికి ముందు వారణాసిలో ఆమె అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేశారు. ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. సక్సెస్ సాధించారు.

### మోదీ మెచ్చిన లడ్డు

ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో తనకు ఇష్టమైన లడ్డు గురించి ప్రస్తావించారు. ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులు తయారు చేసే ఇప్పపువ్వు లడ్డు తనకు చాలా ఇష్టమని ఆయన అన్నారు. తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్తప్రయోగం చేశారని ఆయనతెలిపారు. వారు రకరకాల వంటలు చేస్తున్నారని చెప్పారు. వాటిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారని కూడా అన్నారు. వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, తీయదనం దాగుందని అన్నారు.

---

### ప్రాణత్యాగానికైనా సిద్ధమే..

# ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మత సామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారం జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు.

### బీజేపీపై మండిపాటు

బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండి యన్నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, అలా తాము జరగనీయమని చెప్పారు. "మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం" అని మమత పేర్కొన్నారు.

---

# లవ్ ఫెయిల్..
# మేకను పెళ్లాడిన యువకుడు!

ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం.. అభినందన సినిమాలో హీరో ఎంతో బాధతో పాడే పాట ఇది. ప్రియురాలు వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన తర్వాత.. హీరో పరిస్థితి దారుణంగా అయిపోతుంది. ఒకరకంగా పిచ్చివాడు అయిపోతాడు. ఆఖరికి చనిపోవాలని కూడా అనుకుంటాడు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే స్టోరీలో ఓ యువకుడు రెండు, మూడు సార్లు ప్రేమలో ఫెయిల్ అయ్యాడు. ఇక, ప్రేమ.. ప్రియురాలితో పెళ్లి అచ్చు రాదని అతడికి అర్థం అయింది. అందుకే ఓ వింత, విచిత్రమైన నిర్ణయం తీసుకున్నాడు. అసలు ఈ భూప్రపంచంలో అమ్మాయిలే లేనట్లు.. ఓ మేకను పెళ్లి చేసుకున్నాడు. ఫొటో షూటు కూడా చేయించుకున్నాడు. మేక భార్యతో వివిధస్టైల్స్‌లో ఫొటోలు దిగాడు. ఈ సంఘటన ఎప్పుడు? ఎక్కడ? జరిగిందో తెలియ రాలేదు. ఆ యువకుడి వివరాలు కూడా తెలియరాలేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ పెళ్లిపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ఈ వింత పెళ్లిపై స్పందిస్తున్న కొందరు నెటిజన్లు.. 'అరే ఏంట్రా ఇది.. ఇలా చేసే వేంట్రా'..' ఈ భూమ్మీద నీకసలు అమ్మాయే దొరక లేదా.. ఇది అనిమల్ క్రూయాల్టీ కిందకు వస్తుంది. అతడ్ని శిక్షించాలి' అంటూ మండిపడుతున్నారు. మరి కొందరు' బ్రో నువ్వు చేసింది కరెక్ట్..ఈకాలం అమ్మాయి ల్ని అస్సలు నమ్మడానికి లేదు'..' ఆ మేక కూడా ఆడదే కదా.. మోసం చేసి వెళ్లిపో తుందేమో జాగ్రత్త'అంటూ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు.

### జాతకంలో దోషం.. మేకతో పెళ్లి..

సాధారణంగా జాతకంలో దోషం ఉన్నవారు మేకను పెళ్లి చేసుకుంటారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓ యువకుడు మేకను పెళ్లి చేసుకున్నాడు. జాతకంలో దోషం ఉండటంతో.. దోష నివారణ కోసం ఆ యువకుడు మేక మెడలో తాళి కట్టా డు. ఈ సంఘటన కృష్ణా జిల్లా నూజివీడు పట్టణంలోని అన్నవరం రోడ్‌లో జరిగింది. 2022లో సరిగ్గా ఉగాది రోజున నవ గ్రహ ఆలయంలో పెళ్లి జరిగింది. అప్పట్లో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.

---

# మోనాలిసా డైరెక్టర్‌పై కేసు..

## అత్యాచారం, ఆపై అసభ్య వీడియోలతో వేధింపులు

దర్శకుడు సనోజ్ మిశ్ర గుర్తున్నాడా.. అతను ఎవరు అనుకుంటున్నారా.. మహా కుంభమేళా సెన్సేషన్ మోనాలిసా గుర్తుందిగా.. తనకు సినిమా అవకాశం ఇచ్చిన డైరెక్టరే ఈ సనోజ్ మిశ్ర. కొన్ని రోజుల క్రిం వరకు మోనాలిసా వల్ల వార్తల్లో నిలిస్తే.. తాజాగా మరోసారి అతడి పేరు మార్మోగిపోతుంది. కారణం.. అతడిపై అత్యాచారం కేసు నమోదు కావడమే. ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అసలేం జరిగిం దంటే.. పెళ్లి చేసుకుంటాను, హీరోయిన్‌గా అవకాశం కల్పిస్తానని నమ్మబలికి ఓ యువతిపై పలు మార్లు అత్యాచారానికి ఒడిగట్టాడు. మాట వినకపోతే.. వారి అసభ్య వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని



బెదిరిస్తున్నాడంటూ బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో దారుణం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. డైరెక్టర్‌ను అరెస్ట్ చేశారు. బాధితురాలు.. ఝాన్సీ ప్రాంతంలో నివాసం ఉండేది. 2020లో ఆమెకు డైరెక్టర్ మిశ్రతో పరిచయం ఏర్పడింది. అది కూడా టెక్ టాక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా. పరిచయం కాస్త స్నేహంగా మారడంతో ఇద్దరి మధ్య మాటలు మొదలయ్యాయి. ఈ క్రమంలో 2021, జూన్ 17న మిశ్ర బాధితురాలికి కాల్ చేశాడు. తాను ఝాన్సీ రైల్వేస్టేషన్‌లో ఉన్నానని.. తనను కలవాల్సిందిగా కోరాడు. బాధితురాలు రానని చెప్పడంతో చనిపోతానంటూ మిశ్ర ఆమెను బెదిరించాడు. అతడి బెదిరింపులకు భయపడిన బాధితురాలు తర్వాత రోజు అనగా జూన్ 18, 2021 నాడు మిశ్రాని కలిసింది. తర్వాత ఇద్దరు ఓ రిసార్ట్ కు వెళ్లారు. అక్కడ మిశ్రా బాధితురాలికి మత్తుమందు ఇచ్చి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాక ఆ దరిద్రాన్ని వీడియోలు తీసి బెదిరించి అనేక మార్లు కోరిక తీర్చుకున్నాడు. అంతేకాక బాధితురాలిని పెళ్లి చేసుకుంటానని, తన సినిమాల్లో ఆమెకు అవకాశాలు ఇస్తానని నమ్మబలికాడని చెప్పుకొచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. మిశ్రా విషయానికి వస్తే.. ఆయన గాంధీగిరి, రామ్‌కి జన్మభూమి, లఫంగే నవాబ్, కాశీ టూ కశ్మీర్ వంటి సినిమాలను తెరకెక్కించాడు. మోనాలిసాకు హీరోయిన్ అవకాశం ఇస్తానని ప్రామిస్ చేసిన మిశ్ర.. ప్రస్తుతం ఆమెని యాక్టింగ్ కోర్స్‌లో జాయిన్ చేశాడని సమాచారం.

---

### ఏప్రిల్ 1 నుంచి

# మద్యం షాపులు బంద్

### మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం

భోపాల్: నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మైహార్ పట్టణంలో మాంసం, మద్యం విక్రయాలు తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను అతిక్రమిస్తే..షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించింది. వసంత నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి శక్తి పీఠాల్లో ఒకటి.. మైహార్. ఈ నవరాత్రులను ఈ పట్టణంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. పట్టణవాసులు సైతం భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. ఈ నేపథ్యంలో ఈ శక్తిపీఠాన్ని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది మైహార్ పట్టణానికి తరలివస్తారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే రాష్ట్రంలోని భోపాల్, ఇండోర్‌లలో సైతం మాంసం షాపులను మూసి వేయనున్నారు. ఇక ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మైహార్‌తో సహా 17పట్టణాల్లో మద్యం దుకాణాలను శాశ్వతంగా మూసివేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతిఏటా అమ్మవారి నవరాత్రులు నాలుగు సార్లు జరుపుకుంటారు. కానీ చాలా మందికి ఆశ్వయుజ మాసంలో వచ్చే శరన్నవరాత్రులు మాత్రమే తెలుసు. అంటే దసరా పండగ వేళ జరిగే నవరాత్రి వేడుకలు మాత్రమే తెలుసు. అయితే శరన్నవరాత్రులకు ఎంత ప్రాధాన్యత ఉందో.. చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరుపుకొనే వసంత నవరాత్రలకు అంతే ప్రాధాన్యం ఉంది. ఈనేపథ్యంలో ఉగాది నాటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభమయ్యాయి. దీంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

# కునాల్‌కు శివసేన స్టైల్‌లో స్వాగతం చెబుతాం

### శివసేన యువజన విభాగం నేత రాహుల్ కనల్



ముంబై: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై అనుచిత వ్యాఖ్యల వివాదంలో చిక్కుకున్న స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రకు మద్రాసు హైకోర్టు ఏప్రిల్ 7 వరకూ ముందస్తు బెయిలు ఇవ్వడంపై శివసేన యువజన విభాగం నేత రాహుల్ కనల్ స్పందించారు. కునాల్ ముంబై వచ్చి లీగల్ సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఆయన మహారాష్ట్రలో ఎప్పుడు అడుగుపెట్టినా ఆయనకు "శివసేన స్టైల్"లో స్వాగతం పలుకుతామని చెప్పారు. కునాల్ కామెడీ షో అనంతరం ముంబై హాబిటాట్ స్టూడియోపై దాడి చేసిన శివసేన కార్యకర్తలకు రాహుల్ నాయకత్వం వహించారు. ఈ దాడిలో రాహుల్ పాటు మరో 11 మంది కార్యకర్తలను ఇటీవల పోలీ సులు అరెస్టు చేశారు. అనంతరం వీరంతా బెయిలుపై విడుదలయ్యారు. ఇదే సమయంలో తనను చంపుతామంటూ బెదిరింపులు వస్తున్నాయని కునాల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తనను తాను విల్లిపురం వాసినని చెప్పుకోవడంతో ఆయనకు ఏప్రిల్ 7 వరకూ షరతులతో కూడిన ముందస్తు బెయిలును మద్రాసు హైకోర్టు మంజూరు చేసింది. దీనిపై మీడియాతో రాహుల్ సోమవారం మాట్లాడారు. మద్రాసు హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, అయితే ఏప్రిల్ 7 వరకే ఆయనకు ముందస్తు బెయిలు ఉన్నందున ఆయన ముంబై వచ్చి విచారణను ఎదుర్కోవలసి ఉంటుందని చెప్పారు. తమిళనాడులో కునాల్‌కు ఎలాంటి రక్షణ ఉందో తమకు తెలియదని, ముంబైలో మాత్రం ఆయనకు 'శివసేన స్టైల్'లో స్వాగతం పలుకుతామని చెప్పారు. దీనిపై మరింత వివరిస్తూ, అతిథులను దేవుడిగా భావించే సంస్కృతి ముంబైలో ఉందని, కునాల్ తనను తాను అతిథిగా (ముంబైలో) చెప్పుకుంటున్నారని, అలాంటప్పుడు భయపడటం ఎందుకని ప్రశ్నించారు. ఆయన చట్టాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని చెప్పారు. తాము సైతం లీగల్ విధివిధానాల ప్రకారం ప్రతిరోజూ పోలీస్ స్టేషన్‌కు హాజరవుతున్నట్టు చెప్పారు.

# సొంత మైదానంలో జూలు విదిల్చిన ముంబయి

- కోల్‌కతాపై సునాయాస విజయం
- ఆకట్టుకున్న యువ బౌలర్ అశ్వినీకుమార్
- తొలిమ్యాచ్‌లోనే నాలుగు వికెట్లు తీసిన ఘనత
- హాఫ్‌సెంచరీతో రాణించిన రికెల్టన్

ఐపీఎల్-25లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న ముంబయి ఇండియన్స్ సొంత మైదానంలో జూలు విదిల్చింది. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ జట్టు ఘన విజయం సాధించింది. 8 వికెట్ల తేడాతో కోల్‌కతాను చిత్తు చేసింది. తొలి మ్యాచ్ ఆడుతున్న బౌలర్ అశ్వని కుమార్ 4 వికెట్లతో చెలరేగడంతో కోల్‌కతా స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. స్వల్ప స్కోరును ముంబయి బ్యాటర్లు సునాయాసంగా ఛేజింగ్ చేశారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హర్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో కోల్‌కతా టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ హార్దిక్ నమ్మకాన్ని నిలబెట్టిన ముంబయి బౌలర్లు కోల్‌కతాను ఆదిలోనే దెబ్బతీశారు. 116 పరుగులకే ఆలౌట్ చేశారు. తొలి మ్యాచ్ ఆడుతున్న ముంబై బౌలర్ అశ్వని కుమార్ 4 వికెట్లు తీసి కోల్‌కతా పతనాన్ని శాసించాడు. రఘువంశీ (26), రమణ్‌దీప్ (22) మాత్రం 20కి పైన పరుగులు చేశారు. నరైన్ (0), డికాక్ (1), రహానే (11), వెంకటేష్ అయ్యర్ (3), రింకూ సింగ్ (17), మనీష్ పాండే (19), రస్సెల్ (5) విఫలమ య్యారు. ముంబై బౌలర్లలో తొలి మ్యాచ్ ఆడుతున్న అశ్వని కుమార్ 4 వికెట్లు పడగొట్టాడు. దీపక్ చాహర్ రెండు వికెట్లు తీశాడు. బౌల్ట్, హార్దిక్, విఘ్నేష్ పుత్తూర్, శాంట్నర్ ఒక్కో వికెట్ తీసుకున్నారు.




అనంతరం ఛేజింగ్‌కు దిగిన ముంబయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్‌శర్మ(13) త్వరగానే ఔటైనా, మరో ఓపెనర్ రికెల్టన్(62) అద్భుతమైన హాఫ్ సెంచరీతో చెలరేగి ముంబై విజయాన్ని సునాయాసంగా మార్చేశాడు. విల్ జాక్స్ (16) రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. సూర్యకుమార్(27) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో కోల్‌కతా నిర్దేశించిన 117 పరుగుల లక్ష్యాన్ని ముంబయి 12.5ఓవర్లలోనే ఛేదించింది.ఆంద్రూ రస్సెల్ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. కాగా,ఈ సీజన్‌లో ముంబైకి ఇది తొలి విజయం కాగా,కోల్‌కతాకు ఈ సీజన్‌లో రెండో ఓటమి.

### తొలిమ్యాచ్‌లోనే 4 వికెట్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎంతో మంది యువ ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకొస్తోంది. తాజాగా ముంబయిఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ మరో యంగ్ ట్యాలెంట్‌కు గుర్తింపు తీసుకొచ్చింది. కెరీర్‌లో తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్న ముంబయి బౌలర్ అశ్వనీ కుమార్ ఆకట్టుకున్నాడు. వేసిన తొలి బంతికే వికెట్ తీశాడు. మొత్తం 3 ఓవర్లు వేసి 24 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఎవరీ అశ్వనీ కుమార్ అనే ఆసక్తి చాలా మందిలో మొదలైంది.

23 ఏళ్ల ఈ అశ్వనీ కుమార్ పంజాబ్‌లోని మొహాలికి చెందిన వాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పంజాబ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. 2022లో పంజాబ్ తరపున సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీ ఆడాడు. ముఖ్యంగా షేర్-ఎ-పంజాబ్ టీ20 క్రికెట్ లీగ్‌లో సత్తా చాటి అందరి దృష్టిలో పడ్డాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతడి బౌలింగ్ చాలా మందిని ఆకట్టుకుంది. పంజాబ్ టీమ్ 2024లో అశ్వనీ కుమార్‌ను వేలంలో దక్కించుకుంది. అయితే అప్పుడు అశ్వనీకి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు.

2025లో జరిగిన మెగా వేలంలో ముంబయి టీమ్ అశ్వనీ కుమార్‌ను రూ.30 లక్షలకు దక్కించుకుంది. ఈ సీజన్‌లో ముంబై ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం అశ్వనీకి రాలేదు. తాజాగా వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో అశ్వనీకి అవకాశం ఇచ్చారు. అందివచ్చిన అవకాశాన్ని అశ్వనీ చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. తొలి బంతికే కోల్‌కతా కెప్టెన్ అజింక్యా రహానే వికెట్ తీశాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి కోల్‌కతా పతనాన్ని శాసించాడు.



# ఇన్‌స్టాలో ఆర్సీబీ దూకుడు

ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్సీబీ దూసుకుపోతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)- 2025లో వరుసగా రెండు మ్యాచుల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సత్తా చాటిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)ను సొంతగడ్డపై ఓడించిన ఆర్సీబీ క్రికెట్ ప్రేక్షకుల మనసు గెలిచింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్సీబీ హవా కొనసాగుతోంది. అత్యధిక ఫాలోవర్లు ఉన్న ఐపీఎల్ ఫ్రాంచైజీల జాబితాలో సీఎస్కేను అధిగమించి ఆర్సీబీ తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇన్‌స్టాలో 17.7 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. తాజాగా సీఎస్కేను వెనక్కి నెట్టి 17.8 మిలియన్ల మంది ఫాలోవర్లను ఆర్సీబీ సొంతం చేసుకుంది. ప్రస్తుత ఐపీఎల్ సీజన్లలో సీఎస్కేతో పోల్చితే.. ఆర్సీబీ ఉత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. సోషల్ మీడియాలోనూ తగ్గేదేలేదంటూ భారీ సంఖ్యలో ఫాలోవర్లను సొంతం చేసుకుంది. కాగా.. చెన్నై చెపాక్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు అదరగొట్టింది. చెన్నై సొంతగడ్డపై 17 ఏళ్ల తర్వాత ఆర్సీబీ విజయం సాధించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగుకు దిగిన బెంగళూరు.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. 197 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 146 పరుగులకే పరిమితం అయింది. దీంతో ఆర్సీబీ 50 పరుగుల తేడాతో గెలుపొందింది.

# వరుస ఓటములు.. చెన్నైకి ఏమయింది?

- దారుణంగా విఫలమవుతున్న ఓపెనర్లు, మిడిల్ ఆర్డర్
- నానాటికీ తీసికట్టుగా ఫీల్డింగ్

ఐపీఎల్‌లో చెన్నై ఫ్రాంచైజీకి ఉండే ఆకర్షణే వేరు. ఆ జట్టుకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఐదుసార్లు ఛాంపియన్.. ధోనీ స్పెషల్ ఎట్రాక్షన్.. విజయంతోనే ఐపీఎల్ 2025 సీజన్ మొదలు.. అంతా బాగుందనుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు వరుసగా రెండు ఎదురుదెబ్బలు. ఆరో టైటిల్ రేసును విక్టరీతో మొదలు పెట్టిన సీఎస్కే ఒక్కసారిగా వెనకబడిపోతోంది. పైకి జట్టు అంతా బాగున్నా.. సమస్యలు చుట్టుముట్టాయి.

జట్టులో భీకరమైన హిట్టర్లు లేరు. అలాగని సరైన బ్యాటింగ్ లైనప్ లేదా అంటే కాదని చెప్పలేం.. నాణ్యమైన క్రికెట్ ఆడే ఆటగాళ్లు ఉన్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలను చూస్తే అంతా బాగున్నట్లుగానే అనిపించినా.. మ్యాచ్‌లు జరిగేకొద్దీ లోపాలు బయటపడుతున్నాయి. టీ 20ల్లో పవర్ ప్లే ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐపీఎల్లో ప్రతి జట్టూ పవర్ ప్లేలో దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తుంటుంది. బంతి పాతబడితే పరుగులుచేయడం కష్టమవుతుంది. చెన్నై బ్యాటర్లు విఫలమైన ఈ విభాగంలో మాత్రం.. ప్రత్యర్థులు ఆధిపత్యం ప్రదర్శించారు. పవర్ ప్లేలో కనీసం 9 నుంచి 10రన్‌నేట్‌తో సీఎస్కే బౌలర్లు పరుగులు ఇచ్చేశారు.మేటి స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఈసారి తేలిపోతున్నాడు.మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు. 9ఓవర్లు వేసి 2వికెట్లు మాత్రమే తీసి 89 పరుగులు ఇచ్చాడు.

ఉదాహరణకు తాజాగా జరిగిన రాజస్థాన్ మ్యాచ్‌ను తీసుకుంటే.. పవర్ ప్లేలో ఆ జట్టు 79పరుగులు చేసింది. ఆ తర్వాత మిగతా 14 ఓవర్లలో 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంటే తొలి 6 ఓవర్లలో భారీగా పరుగులు ఇస్తున్న చెన్నై బౌలర్లు.. తర్వాత మాత్రం కట్టడి చేయగలుగుతున్నారు. అదే పవర్ ప్లేలోనూ పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే గ్యారంటీగా విజయం సాధించేదని క్రికెట్ విశ్లేషకుల మాట. గత రెండు మ్యాచుల్లో విఫలమైన ఆల్ రౌండర్ సామ్ కరన్‌ను ఈసారి పక్కన పెట్టి జేమీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడూ ధారాళంగానే పరుగులు (2 ఓవర్లలో 30 రన్స్) సమర్పించడం సీఎస్కేకు తలనొప్పిగా మారింది.పవర్ ప్లే తర్వాత.. పతిరణ,నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా మాత్రమే పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీస్తున్న బౌలర్లు. బౌలింగ్లో మెరుగుకావాల్సిన అవసరం చాలా ఉందనేది కాదనలేని సత్యం.

### ఓపెనింగ్, మిడిల్ ఆర్డర్ విఫలం

11, 8. 0..ఇవీ చెన్నై ఆడిన మూడు మ్యాచుల్లో ఆ జట్టుఓపెనింగ్ భాగస్వామ్యాలు. వన్‌డౌన్‌లో వస్తున్న కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌పై ఒత్తిడి ఉన్నా రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. ఓపెనర్గా బరిలోకి దిగిన రాహుల్ త్రిపాఠి ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాడు. గత సీజన్ వరకు ఇన్నింగ్సును ప్రారంభించిన రుతురాజ్ మళ్లీ అదే స్థానంలోకి వస్తే బాగుంటుంది. డేవన్ కాన్వేతో కలిసి రుతురాజ్ అద్భుతమైన భాగస్వామ్యాలు నిర్మించాడు. ఇక మిడిలార్డర్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీపక్ హుడా, సామ్ కరన్ తొలి రెండు మ్యాచుల్లో విఫలమయ్యారు. గత రెండు సీజన్లలో దీపక్ హుడా ఆటతీరును గమనిస్తే అత్యంత దారుణంగానే ఉంది. 23మ్యాచుల్లో కేవలం 229 పరుగులు మాత్రమే చేశాడు. అయినా అతడిపై నమ్మకం ఉంచి సీఎస్కే అవకాశం ఇచ్చింది. దానిని నిలబెట్టుకోలేకపోయాడు. ఇక ఆల్రౌండర్ పాత్రలో న్యాయం చేస్తాడని ఊహించిన సామ్ కరన్ కూడా ఇటు బౌలింగ్, అటు బ్యాటింగ్‌లోనూ తేలిపోయాడు. దీంతో వారిని పక్కన పెట్టి ఓవర్టన్, విజయ్ శంకర్‌ను తీసుకున్నా ఫలితం మాత్రం అనుకూలంగా రాలేదు. వీరిద్దరూ విఫలమై నిరాశపరిచారు. సీఎస్కే మేనేజ్‌మెంట్ ముందున్న తొలి సవాల్ మిడిలార్డర్‌ను చక్కదిద్దడమే. లేకపోతే రవీంద్ర జడేజా, దూబెపై అదనపు ఒత్తిడి పడుతోంది.

### ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌పై..

గత సీజన్లో 8వ స్థానంలో వచ్చిన ఎంఎస్ ధోనీ ఆఖర్లో సిక్సులు కొట్టి అభిమానులను అలరించాడు. ఇప్పుడూ ఇదే



స్థానంలో ఆడటంపై మాత్రం సీఎస్కే ఫ్యాన్స్ నుంచే రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. అప్పుడంటే మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోవడం వల్ల ఆడటం కష్టమని లోయర్ ఆర్డర్‌కే పరిమితమయ్యాడు. ఈసారి ఐపీఎల్ అలా కాదు.

వికెట్ కీపింగ్లో చురుగ్గా ఉంటూ అద్భుతమైన స్టంపింగ్‌లు చేశాడు. దాదాపు 20 ఓవర్లపాటు మైదానంలోనే ఉండేంత ఫిట్‌నెస్ సాధించాడు. అలాంటప్పుడు బ్యాటింగ్ లోనూ కనీసం ఐదు లేదా ఆరో స్థానంలో వస్తే జట్టు ఓటమి నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువనేది క్రికెట్ విశ్లేషకుల మాట. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఏడో స్థానంలో వచ్చిన ధోనీ 11 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్లో హెట్‌మెయిర్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో పెవిలియన్‌కు చేరాడు. లేకపోతే మ్యాచ్‌ను ముగించేవాడే. మునుపటి 'ఫినిషర్'ను చూసేవాళ్లమని మ్యాచ్‌ను చూసినవారి ఫీలింగ్.

### ఫీల్డింగ్ దారుణం

చెన్నై జట్టులో ధోనీ వికెట్ కీపింగ్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. మెరుపు వేగంతో స్టంపులు పడగొట్టాడు. అలాంటి జట్టులో ఫీల్డింగ్ వైఫల్యం కలవరానికి గురిచేస్తోంది. ఈ అంశంలో తాము ఎంతో మెరుగుపడాలని స్వయంగా కెప్టెన్ రుతురాజ్ అన్నాడంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆర్సీబీతో మ్యాచ్‌లో పటీదార్ ఇచ్చిన మూడు క్యాచ్‌లు చెన్నై ఫీల్డర్లు జారవిడిచారు. అతడు హాఫ్ సెంచరీతో జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు. రాజస్థాన్‌తో పోరులో కనీసం 20 పరుగులు అదనంగా ఫీల్డింగ్ వల్లే వచ్చాయి. ఒకవేళ అక్కడ కట్టడి చేసి ఉంటే చెన్నైకి ఆరు పరుగుల ఓటమి ఎదురయ్యేదే కాదు.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 1 ఏప్రిల్ 2025 20

## నా కుమారుడిని బలిపశువుని చేస్తున్నారు

**- పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి మల్లిక ఆవేదన**

మలయాళ హిట్ చిత్రం 'లూసిఫర్'కు కొనసాగింపుగా వచ్చిన చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలైన రోజు నుంచే వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే హీరో మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా క్షమాపణ చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి మల్లిక ఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ విషయంపై స్పందించకూడదనుకున్నాడు. నా బిడ్డని కించపరిచేలా తప్పుడు కథనాలు చూసి బాధతో పోస్ట్ పెట్టాను. ఎల్2:ఎంపురాన్ తెర వెనక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలుసు. పృథ్వీరాజ్ సుకుమారన్‌ను అన్యాయంగా నిందిస్తున్నారు. తప్పుడు కథనాలు రాస్తున్నారు. వాటిని చూసి ఓ తల్లిగా ఆవేదన చెందుతున్నా. మోహన్‌లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. మోహన్‌లాల్ నాకు ఎన్నో రోజులుగా తెలుసు. తను నా తమ్ముడితో సమానం. నా కుమారుడిని ఎన్నో సందర్భాల్లో ప్రశంసించాడు. ఇప్పుడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అతడు



ఎవరినీ మోసం చేయలేదు. ఈ సినిమాలో సమస్యలు ఉన్నాయంటే ఇందులో భాగమైన అందరికీ బాధ్యత ఉంటుంది. వారంతా కథ చదివారు. చిత్రీకరణ సమయంలో ఉన్నారు. అందరి ఆమోదంతోనే సినిమాగా తీశారు. రచయిత కూడా ఎప్పుడూ పక్కనే ఉన్నారు. అవసరమైతే డైలాగుల్లో మార్పులు చేసేవారు. కానీ, సినిమా విడుదలయ్యాక పృథ్వీరాజ్ మాత్రమే జవాబుదారీ ఎలా అవుతాడు? మోహన్‌లాల్‌కు తెలియకుండా ఇందులో కొన్నిసన్నివేశాలు జోడించారంటూ వస్తున్న వార్తల్లో నిజంలేదు. ఆయన కూడా సినిమా చూశారు.నా కుమారుడు ఎప్పుడూ ఎవరి వ్యక్తిగత నమ్మకాలను వ్యతిరేకించలేదు.. అలా ఎప్పటికీ చేయడు. నా బిడ్డ ఏంటో నాకు తెలుసు అని మల్లిక పోస్ట్‌లో పేర్కొన్నారు.

## బ్లో అప్

రెబ్బా మోనికాజాన్



# చతికిలపడ్డ సల్మాన్ సికిందర్



సల్మాన్‌ఖాన్ తాజా సినిమా సికిందర్ బాక్సాఫీసు వద్ద దారుణంగా ఫెయిలయింది. మామూలుగా రంజాన్ పండగ వచ్చిందంటే బాలీవుడ్ బాక్సాఫీస్ కళకళలాడిపోతూ ఉంటుంది. అగ్ర కథానాయకులు ఎవరో ఒకరు కచ్చితంగా సందడి చేస్తూ ఉంటారు. హౌస్‌ఫుల్ కలెక్షన్లతో థియేటర్లు సందడిగా మారేవి. ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా నటించిన సికందర్ ఈ ఆదివారం విడుదలైంది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించడం, రష్మిక కథానాయిక కావడంతో ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, వాటిని సికిందర్ అందుకోలేకపోయాడు. ప్రస్తుతం ఈ సినిమాకు మరో సమస్య వచ్చి పడింది. ప్రేక్షకులు లేక థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు వెలవెలబోతున్నాయి. విడుదలైన రోజు కాస్త సందడి కనిపించగా, రెండోరోజు చాలాచోట్ల అది కూడా లేదు. దీంతో పలు చోట్ల ఆటలు రద్దు చేశారు. ఒకటి అర టికెట్లు బుక్ చేసుకున్న వారికి డబ్బులు రీఫండ్ ఇచ్చేస్తున్నారు. ఖాళీ థియేటర్ల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. దీనికి రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి సినిమాకు నెగెటివ్ టాక్ రావడం. పాతకథనే అటు తిప్పి ఇటు తిప్పి దర్శకుడు మురుగదాస్ సికిందర్‌గా వండి వార్చడం. సల్మాన్ నుంచి ఇలాంటి సినిమాను అభిమానులు, ప్రేక్షకులు అస్సలు ఊహించలేదు. మరోవైపు సినిమా విడుదలైన రోజే పైరసీ వీడియో బయటకు వచ్చేసింది. అత్యధిక నాణ్యత కలిగిన ప్రింట్లు సోషల్‌మీడియలో దర్శనమిస్తున్నాయి. సినిమాకు సంబంధించిన డౌన్లోడ్ లింక్‌లను చిత్ర బృందం తొలగించే ప్రయత్నం చేస్తున్నా, కొత్తవి పుట్టుకొస్తున్నాయి. ఇది సికందర్ చిత్రానికి కొత్త తలనొప్పులు తెస్తోంది.

**విడుదల విషయంలోనే తప్పటడుగు..**

ఈసారి రంజాన్ పండగ సోమవారం రావడంతో సికిందర్‌ను ఒకరోజు ముందుగా ఆదివారం విడుదల చేశారు. ప్రేక్షకులు వీకెండ్లో సినిమా చూడటానికి అలవాటు పడ్డారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండగలు వరుసగా రావడంతో కుటుంబంతో గడిపేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. పైగా, ఆర్థిక సంవత్సరం ముగింపు కావడంతో చాలా సంస్థలు మార్చి 30, 31న పనిచేశాయి. ఈ ప్రభావం సికందర్‌పై పడిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి వచ్చే వీకెండ్ వరకూ ప్రేక్షకులు ఎదురు చూస్తారా.. లేదా ఓటీటీలో చూడవచ్చని వదిలేస్తారా అనేది చూడాలి. అన్నట్లు ఈ సినిమా తొలిరోజు రూ.26 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా కట్టాయి. కనీసం రూ.30కోట్లు కూడా దాటలేదు. 'ఛావా' (రూ.31కోట్లు) ఫస్ట్ డే కలెక్షన్లను బద్దలు కొడుతుందనుకుంటే చతికిలపడింది.

# 20 ఏళ్లు గుర్తుండే సినిమా: కళ్యాణ్‌రామ్



అర్జున్ సన్నాఫ్ వైజయంతి' 20 ఏళ్లు గుర్తుండే సినిమా అని నందమూరి కల్యాణ్ రామ్ అన్నారు. 20 సంవత్సరాల క్రితం తాను నటించిన 'అతనొక్కడే' చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ.. ఆ వ్యాఖ్యలు చేశారు. కల్యాణ్‌రామ్ హీరోగా నూతన దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన చిత్రమే 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. హీరో తల్లి పాత్రలో విజయశాంతి నటించారు. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నరసరావుపేటలో 'నాయాల్ది' పాట విడుదల కార్యక్రమం నిర్వహించారు. దీకిని కల్యాణ్‌రామ్ హాజరై సందడి చేశారు. ఆయన మాట్లాడుతూ ఇది సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లా లేదు. సక్సెస్ మీట్‌లా అనిపిస్తోందన్నాడు. ఈ సందర్భంగా దాదాపు 12 ఏళ్లుగా తనవద్ద పనిచేస్తున్న మేకప్ మ్యాన్ ఇంటికి కళ్యాణ్‌రామ్ వెళ్లి కొద్దిసేపు ఆ కుటుంబంతో ముచ్చటించాడు.

# సర్దార్ 2 కాన్సెప్ట్ భయపెడుతుంది: కార్తీ



కార్తీ, పీఎస్ మిత్రన్ కాంబినేషన్లో రూపొందుతోన్న చిత్రం 'సర్దార్ 2'. 2022లో విడుదలైన సర్దార్‌కు కొనసాగింపుగా ఈ సినిమా సిద్ధమవుతోంది. తాజాగా ఈసినిమా నుంచి స్పెషల్ వీడియో విడుదలైంది. ప్రముఖ నటుడు ఎస్.జె.సూర్య ఇందులో ప్రతినాయకుడిగా కనిపించనున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సర్దార్' విడుదలయ్యాక చాలా మంది వాటర్ బాటిల్స్ కొనుగోలు చేయడానికి భయపడ్డారని తెలిపారు. పార్ట్ 2 కాన్సెప్ట్ చూస్తే ప్రేక్షకులు తప్పక కంగారు పడ తారని చెప్పారు. సర్దార్ విడుదలయ్యాక చాలామంది వాటర్ బాటిల్స్‌లో నీళ్లు తాగేందుకు భయపడ్డారు. అదే విషయాన్ని తెలియజేస్తూ మాకు సందేశాలూ పంపారు. ఆ సినిమా అంత స్ట్రాంగ్ మెసేజ్‌ను ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్లింది. పార్ట్ 2కు సంబంధించి మిత్రన్ నాకు కాన్సెప్ట్ చెప్పినప్పుడు షాకయ్యా.. ఇది ప్రేక్షకులను మరింత భయపెడుతుంది. భారీ బడ్జెట్‌తో దీనిని రూపొందిస్తున్నాం. ఇందులో ఎస్.జె.సూర్య భాగం కావడం ఆనందంగా ఉందని కార్తి తెలిపారు.

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.జె. సూర్య మాట్లాడుతూ.. సర్దార్ నాకెంతో నచ్చింది. మిత్రన్ నన్ను కలిసి పార్ట్ 2కు సంబంధించిన స్టోరీ చెప్పినప్పుడు.. తప్పకుండా చేయాలనిపించింది. ఇందులోని పాత్ర ఒక నటుడిగా నన్నెంతో సవాలు చేస్తోంది. ఒక మంచి సందేశాన్ని ఇస్తూనే ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందీ చిత్రం. హిందీ మార్కెట్లోనూ ఈ సినిమా విశేష ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్ముతున్నా. ఇదొక గొప్ప పాన్ ఇండియా సినిమా కానుందని ధీమా వ్యక్తం చేశాడు. వెల్లడించారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఆషికా రంగనాథ్, మాళవికా మోహనన్ కీలక పాత్రలు. పోషిస్తున్నారు.

# ఎల్ 2: ఎంపురాన్ కలెక్షన్ల సునామీ



మళయాల సూపర్‌స్టార్ మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన 'ఎల్ 2: ఎంపురాన్' సినిమా రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ సమయంలో రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి మలయాళ సినిమాగా నిలిచింది. ఈ నెల 27న విడుదలైన సినిమా 5 రోజులు పూర్తికాకముందే రూ.200 కోట్లు రాబట్టిందని తెలుపుతూ మోహన్ లాల్ ఆనందం వ్యక్తం చేశారు. 'ఎంపురాన్' చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. విజయవంతమైన లూసిఫర్‌కు సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా భారీ అంచనాలతో విడుదలైన సంగతి తెలిసిందే. ఫస్ట్ షో నుంచే మంచి టాక్ సొంతం చేసుకోగా.. మరోవైపు కొన్ని సన్నివేశాల విషయంలో వివాదం నెలకొంది. అలాంటి పరిస్థితుల్లోనూ భారీ వసూళ్లు రాబట్టడంపై మోహన్ లాల్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల జాబితాలో ప్రథమ స్థానంలో 'మంజుమ్మెల్ బాయ్స్' ఉంది. గతేడాది విడుదలైన ఈ సినిమా ఆల్‌టైమ్ కలెక్షన్స్ రూ.240 కోట్లు. దాదాపు నాలుగున్నర రోజుల్లోనే 'ఎంపురాన్' రూ.200 కోట్లు రాబట్టడం విశేషం. తక్కువ రోజుల్లోనే రూ.200 కోట్లు కలెక్ట్ చేసిన సినిమాగా, అత్యధిక వసూళ్లు రాట్టిన రెండో మలయాళ మూవీగా కొనసాగుతోంది 'ఎంపురాన్'. మరికొన్ని రోజుల్లోనే అత్యధిక వసూళ్లు చేసిన తొలి మలయాళ సినిమా కానుంది.